



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 30 ఆగస్టు 2025

పేజీలు - 08




# వెళ్ళిరావయ్యా.. ఉండ్రాళ్ళయ్యా!

## గంగ ఒడికి చేరిన గణేషుడు

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం.. భక్తుల కోలాటాలు.. డప్పు మోతలు..

బాణాసంచా పేలుళ్ల మధ్య సాగిన ఊరేగింపు

జిల్లా వ్యాప్తంగా 1600లకుపైగా విగ్రహాలు నిమజ్జనం

నదులు, చెరువుల వద్ద పోలీస్ బందోబస్తు.. డ్రోన్ కెమెరాలతో నిఘా

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

గణపతిపప్పా మోరియా..! అంటూ జిల్లాలో వినాయక నిమజ్జనం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. మూడు రోజుల పాటు విశేష పూజలందుకున్న విఘ్నేషుడిని శుక్రవారం నిమజ్జనం చేశారు. రంగులు చల్లుకుంటూ భక్తుల కోలాటాలు.. డప్పు మోతలు.. బాణాసంచా పేలుళ్లతో వినాయకుడిని నిమజ్జనం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎటుచూసినా వినాయక సందడే కనిపించింది. 1600లకు పైగా విగ్రహాలు నిమజ్జనం అయినట్లు తెలుస్తోంది. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. నదులు, చెరువుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న వినాయకుడి నిమజ్జనం అనగానే ప్రతి ఒక్కరిలో ప్రత్యేక ఉత్సాహం కలుగుతుంది. శుక్రవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా ఈ నిమజ్జన సందడి నెలకొంది. పల్లె..పట్టణం అనే తేడా లేకుండా వినాయక ప్రతిమలు ఏర్పాటు చేశారు. మిగతా 2పేజీలో

జిల్లా వ్యాప్తంగా ఘణంగా గణేష్ నిమజ్జనం లోపలి పేజీల్లో..

## నగరంలో అస్తవ్యస్తంగా ట్రాఫిక్... అవస్థల్లో ప్రజలు

2లో



## వ్యవసాయ అనుబంధ రంగాలకు.. రుణాలను మంజూరు చేయండి!

8లో

## 2న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాక

చింతకొమ్మదిన్నెలో స్మార్ట్ కిచెన్ ప్రారంభించనున్న మంత్రి

సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసరావుతో కలిసి ఏర్పాట్లు

పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సరఫరాకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం చింతకొమ్మదిన్నె మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో అధునాతన వసతులతో నిర్మించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ ను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ..మిగతా 2వపేజీలో

## నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** ఉమ్మడి కడప జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 30న శనివారం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో ఓబులమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో కీలకమైన వ్యవసాయం, ఉద్యానం, వైద్యం, డ్వామా, డీఆర్డీడీఏ, ఐసీడీఎస్, ఏపీఎస్పీడీసీఎల్, పీఆర్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖ, విద్యాశాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలపై చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి జడ్పీ ఛైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఉమ్మడి కడప జిల్లా పరిధిలోని జడ్పీటీసీ సభ్యులు, ఆహ్వానితులు ఈ విషయాన్ని గమనించి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని సీఈవో సూచించారు.

## కూటమి పాలన అరాచక పాలన

అధైర్య పడవద్దు మనకు మంచి రోజులు వస్తాయి

ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం - ప్రజాదర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి



7లో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శనివారం
30 ఆగస్టు 2025

# 2న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాక

(మొదటి పేజీ తరువాయి)



సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసరావు తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో.. నూతన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ ను రాష్ట్ర మంత్రిచే ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహక ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా.. సికె దిన్నె మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు భోజనాన్ని వండి సరఫరా చేసేందుకు సికె దిన్నె జెడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆటోమేషన్ సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ కు సంబంధించి.. వంట సామాన్లు, ఇతర మౌలిక సదుపాయాలను సమగ్ర శిక్ష అభియాన్ డైరెక్టర్ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ ప్రారంభోత్సవానికి హాజరయ్యే రాష్ట్ర మంత్రి వెంట పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వారితోపాటు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉండడంతో.. పాఠశాల ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రం ఇతర ఏర్పాట్లపై సంబందిత అధికారులకు ఆదేశాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట.. కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఆగ్రోస్ డిఎం జోయల్ విజయ్ కుమార్, ఎస్ఎస్ఏ, సంబందిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెళ్ళిరావయ్యా.. ఉండ్రాళ్ళయ్యా!

(మొదటి పేజీ తరువాయి)

బుధ, గురు, శుక్రవారాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. ప్రత్యేక వాహనాలకు పెద్దపెద్ద ఉత్సవ కటౌట్లతో అలంఖరించి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్తారు. ఈ సందర్భంగా పిల్లా పెద్ద యువత మహిళలు యువతులు తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ, డప్పులు.. డీజే శబ్దాలతో మోతేక్తించారు. వాటికి అనుగుణంగా ఊగిపోతూ ప్రత్యేక డాన్సులు చేస్తూ యువత ఊరేగింపులో పాల్గొంటారు. ఒక్కో వినాయక కమిటీ ఒక డ్రెస్ కోడ్‌ను సైతం పాటిస్తాయి. వీటికి తోడు భారీ బాణాసంచాలు పేలుస్తూ ఊరేగింపు అద్యంతం ప్రత్యేక సందడిగా మార్చేశారు. జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూరు, కమలాపురం వంటి పట్టణ ప్రాంతాలే కాకుండా ప్రతి గ్రామాన వినాయక నిమజ్జనాన్ని వైభవంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 4500 విగ్రహాలను చవితి రోజున ప్రతిష్టించినట్లు పోలీసుల రికార్డుల ప్రకారం తెలుస్తోంది. అందులో మొదటి రోజే 1350 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు తెలుస్తోంది. మూడవరోజు శుక్రవారం 1600 వరకు విగ్రహాలు నిమజ్జనం అయినట్లు అధికారులు చెబుతున్నారు. కడప పట్టణంలోని చిన్నచౌకు, అప్సర, శంఖరాపురం, ఎన్జీఓ కాలనీ, కోఆపరేటీవ్ కాలనీ, ఆర్టీసీ బస్టాండ్, వైజంక్షన్, ఎర్రముక్కపల్లి, జడ్పీ, ఐటీఐ, బాలాజీ నగర్, అక్కాయపల్లి, బిల్టప్, మాసాపేట, కృష్ణాసర్కిల్ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విగ్రహాలు నిమజ్జనానాకి తరలిపోయాయి. గంగ ఒడికి చేరాయి. దేవుని కడప చెరువులో నిమజ్జనానికి ప్రత్యేక క్రేన్‌లు ఏర్పాట్లు చేశారు. కడప నగరంలోని పలు సర్కిళ్ళలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అయితే ఈ నిమజ్జనం సందర్భంగా ఎటువంటి ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ జిల్లాలోని అన్ని పెన్నా, పాపాగ్ని, కుందు నదులు, చెరువుల వద్ద ప్రత్యేక భద్రత ఏర్పాటు చేసింది. డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించారు. ఏదిఏమైనప్పటికీ వినాయక నిమజ్జనం జిల్లాలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## మూడవ రోజు ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు, చాపాడు మండలంలో మూడవ రోజు వినాయకుడి నిమజ్జనం ప్రశాం తంగా ముగిసింది. ఉదయం పూజ చేసిన తర్వాత భక్తులు వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు ర్యాలీగా బయలుదేరారు. పల్లెలలో గణనాథుల శోభాయాత్రతో సందడి వాతావరణం నెల కొంది. అల్లాడుపల్లి కుందూ నదికి భారీగా గణనాథులు తరలివెళ్లాయి. గణేశ్ విగ్రహాలను చూసేందుకు భారీగా భక్తులు తరలి రావడంతో అటు సీతారాంపురం రోడ్డు, ఇటు అల్లాడుపల్లి రోడ్లు జనంతో నిండిపోయాయి. మైదుకూరు, ప్రొద్దుటూరు నుంచి బయలుదేరిన వినాయకుడి విగ్రహలు చాపాడు మీదుగా వచ్చి కుందు నదిలో ర్యాలీగా వచ్చి నిమజ్జనం చేశారు. కుందు నది పరిసర ప్రాంతాల్లో భారీ పోలీసు భద్రతను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ భద్రతలో భాగంగా మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్, చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య మరియు వారి సిబ్బంది పరివేక్షణలో నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

## వైభవంగా గణేష్ నిమజ్జనం

### మండలంలో గ్రామాలలో విగ్రహాలు నిమజ్జనం

### కె.సి.కెనాల్,తెలుగుగంగ, కుందునది వద్ద నిమజ్జన ఉత్సవం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు కేసీ కెనాల్ వద్ద, దువ్వూరు ఆనకట్ట వద్ద,నెలటూరు కుందూనదివద్ద, చల్లబసాయపల్లె సమీపంలోని తెలుగంగ డ్యాం వద్ద శుక్రవారం వైభవంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. దువ్వూరు మండల అధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రాంతాల నుంచి భారీస్థాయిలో నిమజ్జనానికి గణేష్ విగ్రహాలు వచ్చాయి. అయా ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను తీసుకు వెళ్లి అక్కడ కేసీ కెనాల్ లో, కుందూ నది వద్ద, తెలుగు డ్యామ్ లో నిమజ్జనం చేసిన తర్వాత ఆ వాహనాలను అక్కడ నుంచి అయా ప్రాంతాలకు వెళ్లే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. అటు మండల తహశీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ ల ఆధ్వర్యంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, దువ్వూరు పోలీసులు గణేష్ నిమజ్జనాన్ని పర్యవేక్షించారు. నిమజ్జనానికి దూరమున పిల్లలను, మద్యం సేవించిన వారిని నిలిపి వేసి కొద్ది మందిని మాత్రమే విగ్రహాల వెంట పోవడానికి అనుమతించారు. విద్యుత్ శాఖ అధికారులు నిమజ్జనం జరిగే చోట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. వినాయక చవితి మూడో రోజు కావడంతో అధిక సంఖ్యలో నిమజ్జనానికి గణేష్ విగ్రహాలు వచ్చాయి. ఎంతో వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండలంలో వివిధ గ్రామాలకు చెందిన విగ్రహాలు నిమజ్జనం చేశారు. దువ్వూరు మండలంలోని గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. ఏదిఏమైనా వినాయక చవితి ఉత్సవాలు అన్ని గ్రామాల్లో ప్రశాంతంగా జరిగాయని అయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. గుడిపాడు గ్రామంలో కొద్దిపాటు ఘర్షణ జరగా వెంటనే ఎస్ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వెళ్లి అల్లరి చేసేవారిని చెల్లాచెదురు చేశారు.



## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల శుక్రవారం ఆదేశాలు జారీ చేశారని,ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు, 1 సెప్టెంబర్, 2025 నుండి 30 నవంబర్, 2025 వరకు లేదా నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారని జిల్లా కలెక్టర్ మరియు డీఎంఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అక్రిడేషన్ సౌకర్యం కలిగి ఉన్న సంబంధిత యాజమాన్యాలు వారి సంస్థ పని చేస్తూ ప్రస్తుతం కొనసాగుతున్న వారి జాబితాను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేసి ఈ నెల 30వ తేదీ లోపు అందజేసి పొడిగింపు స్టిక్కర్లు పొందగలరని కోరడమైనది.

## విజయదుర్గ కాలనీలో ఘనంగా జరిగిన వినాయక నిమజ్జనం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని విజయదుర్గ కాలనీలోని 4వ రోడ్డులో శ్రీ వర సిద్ధి వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ఘనంగా నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు గోవిందు నాగరాజు, ఆర్ సుధాకర్, ఏసీ కొండారెడ్డి, పల్లా రాధాకృష్ణ, సిఆర్ఐ సునీల్ జయంత్, సంగినాదం ఆంజనేయులు, రామయ్య చిట్ ఫండ్స్ అధినేత రమేష్, రాజారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తిమ్మారెడ్డి సాంబశివరెడ్డి, సుబ్బన్న, గుత్తి వేణు, రఘునాథ్ నాయుడు, విజయదుర్గా కాలనీ వాసుల ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లగొండువారిపల్లిలో రూ. లక్షకు లడ్డు కైవసం చేసుకున్న ముద్దన్న గారి సోమనాథ్



**లింగాల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని నల్లగొండువారిపల్లి సాయి బాబా గుడిలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మూడవరోజు శుక్రవారం వినాయకుడు దగ్గర 15 కేజీల లడ్డు ఒక లక్ష రూపాయలకు ముద్దన్నగారి సోమునాథ్ కైవసం చేసుకుని దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన గణనాథునికి ప్రత్యేక పూజలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు బిడ్డ యూట్యూబ్ హరి గ్రామస్తులు మాట్లాడుతూ బుధవారం వినాయక చవితి పండుగ రోజు నుండి గ్రామస్తులు యువత కలిసి గణనాథునికి విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని, ఆ గణనాథునికి పూజలు నిర్వహించడం వలన ఊరికి ప్రతి ఇంటికి విఘ్నాలు తొలగి శుభాలు కలుగుతాయని ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో ప్రతి ఇంటికి సిరిసంపదలు కలగాలని, భజన కార్యక్రమాలతో ఆనందోత్సాహాల మధ్య గణనాధునికి పూజలు నిర్వహించి, గణనాథుని ఆశీస్సులు పొందడం జరుగుతుందన్నారు. ఈ వినాయక చవితి కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల హరి ఫేస్బుక్ లో లక్కి డ్రా లో 8వేలు మంది కామెంట్ చెయ్యగ అందులో లక్ష అని ముందుగా చెప్పిన వారికి లైవ్ లో టోకెన్ తీసి సెలెక్ట్వినాయక216 రూపాయలు 1516 రూపాయలు 1016 రూపాయలు గిఫ్ట్ గా క్యాస్ ఇస్తున్న అని పులివెందుల హరి తెలిపారు. ఈ సందర్భంగా యూట్యూబ్ హరి ఫేస్బుక్ ఫాలోవర్స్ యూట్యూబ్ సబ్స్క్రైబ్ సాంస్కృతిక కార్యక్రమాలలో ఇటువంటి లక్కీ డ్రా కార్యక్రమాలు చేపడుతున్నందుకు మెసేజ్ ద్వారా హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# ఆటో చోరీ చేసిన వ్యక్తి అరెస్టు



**కడప క్రైమ్, మేజర్ న్యూస్ :** కడప నగరంలోని ఎన్జీవో కాలనీకి చెందిన తుమ్మలూరు అనిల్ కుమార్ ఆటో దొంగతనం చేసి పారిపోతుండగా సీసీ కెమెరాలు, టెక్నికల్ ఆధారంగా తాడిపత్రి – తిరుపతి బైపాస్ రోడ్డు లోని చలమారెడ్డి పల్లె క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం చిన్న చౌక్ పోలీసులు వలపని పట్టుకొని నిందితున్ని అరెస్టు చేశారు, అతని వద్దనుండి ఆటోను స్వాధీనం చేసుకొని విచారించారు, నిందితుడు గతంలో కూడా అనేక ప్రాంతాలలో ఆటోలు దొంగతనం చేసి జల్సాలు చేసేవారని తెలిపారు, ఇతని పైన గతంలో 7 క్రిమినల్ కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో నమోదయాయని పేర్కొన్నారు, తిరుపతి వెస్ట్, తిరుపతి ఈస్ట్, రైల్వే కోడూరు, చెన్నూరు, కడప వన్ టౌన్, చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతని ఆటో దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు, ఈ కేసును త్వరితగతన చేదించిన సీఐ ఓబులేసు, ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి, రవికుమార్, హెడ్ కానిస్టేబుల్ శివకుమార్, కానిస్టేబులను, డిఎస్పి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు,

# లింగాల మండలంలో పలు గ్రామాల్లో వినాయక స్వామి నిమజ్జనలు



**లింగాల మేజర్:** లింగాల మండలంలోని పలు గ్రామాలలో లింగాల, కోమనూతల, ఎగువపల్లి, దిగువపల్లి, బోనాల, పలు గ్రామాలలో వినాయక స్వామి నిమజ్జన కొనసాగింది. ఈ నిమజ్జనంలో భాగంగా వినాయక చవితి పండగ అంగరంగ వైభవంగా కొనసాగింది. ప్రతి గ్రామంలోని అన్నదాన కార్యక్రమాలు, లడ్డు ప్రసాదం వేలం పాటలు, కొనసాగాయి, ఎగువపల్లి గ్రామంలో వినాయక స్వామి లడ్డు ప్రసాదం వేలంపాట చిన్న గ్రామమైన వేలంపాట దాదాపు 66000 వేల రూపాయలకు చేరుకుంది. ఇది స్వామి వారి లడ్డు ప్రసాదం కావున ఎంతో ఉత్సాహంగా భక్తులు పాల్గొన్నారు. వినాయక స్వామి నిమజ్జనంలో ఎటువంటి సమస్యలు కలవకుండా స్వామి వారిని ఎంతో సంతోషంగా ఎంతో ఉత్సాహం అ గ్రామాల్లో పెద్ద పండుగ లాగా పిల్లలు పెద్దలు మహిళలు యూత్ పెద్ద ఎత్తున పాల్గొని నిమర్జనం కొనసాగించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ శాఖ కూడా ఎంతో సహకరించి నిమర్జనం ప్రశాంతంగా ముగిశాయి.



# శ్రీ అభయ విఘ్నేశ్వర స్వామి దర్శించుకున్న కానాల మల్లికార్జున రెడ్డి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద వెలసి ఉన్న శ్రీ అభయ విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ యువ కానాల మల్లికార్జున రెడ్డి , వీరికి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు నరసింహ వినాయక్, అంబిశెట్టి వెంకటసుబ్బయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలు అందజేశారు. అనంతరం ఆయన ఘనంగా సన్మానించారు. అంతకుముందు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి 5 వేల 116 రూపాయలు సమర్పించుకున్నారు. ఆయన వెంట పుట్టాల శివ యాదవ్, సుంకు సురేష్, రామాంజనేయులు, మస్తాన్ తదితరులు ఉన్నారు.

# తెలుగు భాషా ప్రాచుర్యానికీ ఎనలేని సేవలు

### తెలుగు విభాగధిపతి డా.నాగలక్ష్మిదేవి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తెలుగు భాషా సంరక్షకులుగా, ప్రాచుర్యానికీ గిడుగు రామ్మూర్తి పంతులు ఎనలేని సేవలు చేశారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగధిపతి డా.నాగలక్ష్మిదేవి కొనియాడారు. శుక్రవారం ఆ కళాశాలలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రాంధిక భాష స్థానంలో వ్యవహారిక భాషను బాగా ప్రాచుర్యంలోకీ తెచ్చిన ఘనత గిడుగు రామ్మూర్తి పంతులదని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.బాలకొండ గంగాధర్, డా.మల్లేశ్వరమ్మ, మాధవరావు, షఫివుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం..**

జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నాగేంద్ర అన్నారు. అలాగే వ్యాయామ విభాగం అధిపతి డా.బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ హాకీ క్రీడా ఒకానొకప్పుడు ప్రపంచ దేశాలను శాసించిందన్నారు. దీనికి ప్రధాన తాత్కారం ఏడుసార్లు ఒలింపిక్స్ లో భారత్ స్వర్ణ పతకాలు సాధించినట్లు వివరించారు. అనంతరం ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మాట్లాడుతూ వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించి ఈనెల 30న బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. సతీష్, డా.శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్, నాగలక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది

### ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు కరస్పాండెంట్ మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.కె వల్లి ఆదేశాల మేరకు కళాశాల ఆవరణంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం వేడుకలను విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమ్మకు అమ్మ భాషకు ప్రత్యామ్నాయాలు ఉండవని అమ్మలాంటి కమ్మనైన భాష మన తెలుగు భాష అని తెలుగు భాష ఎంతో ప్రశస్థి ఎంతో ప్రఖ్యాత కలిగిన ప్రాచీనమైన మన తెలుగు భాషను మనమందరం పరిరక్షించుకొని తెలుగు భాషను ఉచ్చరణలో ఉంచుతూ పరిపాలన భాషగా కొనసాగి అధికార భాషగా గుర్తించేలాగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అప్పుడే మన భాషకు విశిష్టత గౌరవం లభిస్తుందని భాషా పరిరక్షణ మన అందరి పైన ఉందని అది మనందరి బాధ్యత కర్తవ్యం అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ముడియం గురు స్వప్న, అధ్యాపకులు శారద బాలసుబ్బయ్య వీరలక్ష్మి, ఉష, రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బలరామ జయంతి రైతుల పండుగ

### వైభవంగా రైతుల దినోత్సవం
### బికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు సహదేవ రెడ్డి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** రైతు కుటుంబాలకు ఆరాధ్య దైవం బలరాముడు జయంతి విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి సహదేవరెడ్డి అన్నారు శుక్రవారం రాత్రి గోపాయ పల్లె శివాలయం కుమ్మర పల్లె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల్లో బలరామ జయంతి జాతీయరైతు దినోత్సవాన్ని బికెఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సహదేవ రెడ్డి మాట్లాడుతూ బలరాముడు నాగలి చేత పట్టి భూమి దున్నేవాడు కాబట్టి వ్యవసాయానికి రైతులు దైవంగా భావిస్తారు అన్నారు. భగవాన్ బలరాముడిని నాగలని పూజించివ్యవసాయం సస్యశ్యామలంగా ఉండాలని ప్రార్థించారు. వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందినప్పుడు దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు రైతులను ఇబ్బంది పెట్టే దిగుమతులను ఆపి ఇక్కడ పండించే ఉత్పత్తులను ఎగుమతి చేసే దానికి ప్రభుత్వాలు సహకారం అందించాలన్నారు పకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సాహం అందించి పెట్టుబడి రాయితీ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించాలన్నారు అనంతరం వేదాంత గీతా ఫౌండేషన్ అభినవ శంకరానంద స్వామీజీ ప్రవచనాలు అలరించాయి. బలరాముని జననం నాగలిని ఉపయోగించి యమునా నదిని పాయలుగా చీల్చి పంటలకు నీరు అందించారన్నారు నేటి కాలువలకు ఆరాధ్యం ఆనాడే నాంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో బికెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి రామకృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి సుబ్బిరెడ్డి సహాయ కార్యదర్శి తులసీశ్వర్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి కేశవరెడ్డి వెంకట శివారెడ్డి రామారెడ్డి గరుడ రెడ్డి కుమ్మర శ్రీనివాసులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్న హోటల్ పై చర్యలు తీసుకోవాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్న గాంధీ రోడ్డు నుండి శ్రీరాములపేట వరకు పొడవుగా వున్న కూల్ కోర్టు హెూటల్ పై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, టౌన్ బ్యాంకు ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు తెలిపారు. ఈ విషయమై స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ చింతా రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పార్లర్ లోని వ్యర్థాలను, కాలుష్య గాలిని తమ ఇళ్లవైపు వదులుతున్నారని దీంతో చిన్నారులకు, పెద్దలకు శ్వాసకోస వ్యాధులు వస్తున్నాయన్నారు. ఇళ్లు జిడ్డుగా మారుతున్నాయని, పలువురు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని తెలిపారు. పార్లర్ వెనుకవైపు ఉన్న చిన్న రోడ్డును ఆక్రమించుకుని అరుగులు కట్టారని, మురుగు కాల్వలు పూడ్చి దానిపై జనరేటర్ ఏర్పాటు చేసుకుని రాకపోకలకు, మురుగు పారుదలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. పార్ల ర్పై చర్యలు తీసుకుని మరో చోటకు మార్చుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

# దువ్వూరు ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవ వేడుకలు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని, క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో “వ్యవహారిక తెలుగు పితామహుడు” అని పిలువబడే మహాకవి, మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల అర్పించారు. వాటిలో భాగంగా విద్యార్థులకు గిడుగు రామమూర్తి పంతులు జీవిత విశేషాలను తెలుగు ఉపాధ్యాయులు బి. గంగాధర్, కె. రామచంద్రారెడ్డి వివరించారు. ఆయన తెలుగు భాషను సులభంగా, సొంపుగా, అందరికీ అర్థమయ్యేలా వ్యవహారిక భాషలో బోధించాలన్న కృషి చేశారని విద్యార్థులకు తెలియజేశారు. పంతులు తెలుగు సాహిత్యాన్ని పాండిత్యభరితమైన “గ్రాంథికం” నుంచి విడదీసి, సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా సులభ తెలుగులో రచనలు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు అధ్యక్షత వహించి విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. భాష అనేది మన సంస్కృతి, మన గౌరవం, మన గుర్తింపు అని, ప్రతి విద్యార్థి తెలుగు భాషపై గర్వం కలిగి ఉండాలని సూచించారు. తెలుగు ఉపాధ్యాయు రాలు కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆమె విద్యార్థులకు గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషాభిమానాన్ని వివరించారు. పం తులు కృషి వల్లనే తెలుగు భాషలో సులభత, సహజత్వం, అందరికీ అర్థమ య్యే విధానం ఏర్పడిందని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తెలుగు భాషపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కొంతమంది విద్యార్థులు తెలుగు భాషపై వ్యాసాలు, కవితలు చదివారు. మొత్తానికి, ఈ వేడుకలు తెలుగు భాషా మహిమను, గిడుగు రామమూర్తి పంతులు కృషిని గుర్తు చేస్తూ, విద్యార్థుల్లో భాషా గౌరవం, భాషా పరిరక్షణ భావాలను పెంపొందించాయి.



# అన్నమయ్య జిల్లాలో బద్వేల్‌ను విలీనం వద్దు

**బద్వేల్‌ను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జిల్లా ఏర్పాటు చేయాలి ..!**
**శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ప్రత్యేక జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో**
**స్థానిక నాలుగు రోడ్ల కూడలి యందు భారీగాప్రజలు,పలుపాఠశాలలు,కళాశాలల విద్యార్థులు మానవహారం..**
**బ్రహ్మంగారి జిల్లా" కావాలని ప్రజలు ప్రజా సంఘాల ప్రతినిధులు నినాదాలు చేశారు.**





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో బద్వేల్‌ను విలీనం వద్దు.. బద్వేల్‌ను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జిల్లాగా ఏర్పాటు చేయాలి అంటూ శ్రీ వీరబ్ర హ్మేంద్రస్వామి ప్రత్యేక జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి యందు భారీగాప్రజలు, పలుపాఠశాలలు, కళాశాలల విద్యార్థులు మానవహారంగా ఏర్పడి బ్రహ్మంగారి జిల్లా కావాలని ప్రజలు ప్రజా సంఘాల ప్రతినిధులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు, అడ్వకేట్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి కాలజ్ఞానాన్ని తెలియజేసిన భవిష్యత్తు దార్శనికులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పేరుతో జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రస్తుతము జిల్లాల పునర్విభజన మరియు నూతన జిల్లాల ఏర్పాటు క్రమంలో ముఖ్యమంత్రి, ఎన్డిఏ ప్రభుత్వము తప్పని సరిగా ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు ప్రయోజనాలు నేపథ్యంలో పరిపాలన సౌలభ్యం కొరకు బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, ఈ ప్రాంతాలకు అతి చేరువలో ఉన్న ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలను ఏకీకరణ చేయాలన్నారు. నల్లేరు విశ్వనాథరెడ్డి వైసిపి మాట్లాడుతూ శ్రీ వీరబ్ర హ్మేంద్రస్వామి జిల్లాగా ఏర్పాటు చేయడం వలన నీటి వనరులు, వ్యవసాయ అభివృద్ధి జరుగుతాయన్నారు. బి.సి చైతన్య సమితి అధ్యక్షులు రమణ మాట్లా డుతూ బద్వేలు ప్రాంతమును వీరబ్రహ్మేంద్రస్వామి పేరుతో జిల్లా కేంద్రము గా చేసి. రైలు సౌకర్యం కల్పించడం వల్ల రాష్ట్రానికి వ్యాపార రాజధాని కాగల దన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు, ప్రత్యేక జిల్లా సమితి ప్రచార కార్యధర్శి కావేటి .రమేష్ యాదవ్ మాట్లాడుతూ బద్దెన ,మొల్లమాంబ వంటి కవుల పుట్టినిల్లు అని,"బ్రహ్మం సాగర్" ద్వారా స్వర్గీయ.ఎన్ టి రామారావు గారు చరిత్రలో నిలిచిపోయారన్నారు, అలాగే చంద్రబాబు గారు బద్వేలును జిల్లాగా చేసివైద్యము, విద్య, రవాణా, రెవిన్యూ ,మరియు పరిపాలన సౌలభ్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉండేలా చేయించాలన్నారు. సాధన సమితి ప్రధాన కార్యదర్శి చంద్ర ఓబుల్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్,కత్తి బ్రహ్మయ్య, బిజెపి నాయకులు పెద్దిరెడ్డి.సతీష్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య, దళిత నాయకులు ముండ్ల పాటి.పిచ్చయ్య,కేశవయ్య, ప్రసాద్, బి.ఎస్.పి కన్వీనర్ గౌస్ పీర్, ఆర్యవైశ్య వర్తక సంఘం ప్రెసిడెంట్ కొం డపల్లి చిన్న సుబ్బారావు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జిల్లా సాధన సమితి ముఖ్య బాధ్యులు మరియు కార్యవర్గ సభ్యులు ప్రజా ప్రతినిధులు వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల బాధ్యులు రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్ ఇ ధనుం జయ, ప్రైవేటు పాఠశాలల సంఘ సభ్యులు రామసుబ్బారెడ్డి, సుబ్రమణ్యం యాదవ్,సాధన శ్రీనివాసులు, కుప్పాల నరసింహులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మహిళ మెడలో చైన్ లాక్కెళ్ళిన దుండగుడు



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ డి. శ్రీనివాసులు, ఎస్సై తిమోతి

**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని సిద్ధమూర్తిపల్లి వద్ద మహిళ మెడలో చైన్ లాక్కెళ్ళిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సిద్ధమూర్తి పల్లె గ్రామానికి చెందిన పాలకులను మల్లేశ్వరి తన పొలం వద్ద పనులు ముగించుకొని ఇంటికి గడ్డిమోపుతో ఇంటికి వస్తున్న క్రమంలో సిద్ధ మూర్తి పల్లె స్టేజి వద్ద గుర్తుతెలియని వ్యక్తి పల్సర్ బైక్ లో వచ్చి, మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు సరుడును లాక్కెళ్లాడు. బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది సంఘటన స్థలానికి పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, కలసపాడు ఎస్ఐ, తిమోతి చేరుకొని పరిశీలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి సేవలో పుష్ప సినిమా నటుడు కేశవ



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని పుష్ప సినిమా కామెడీ యాక్టర్ కేశవ దర్శించుకున్నారు. వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాగ తం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన దర్శ నానికి రావడంతో భక్తులు, స్థానిక ప్రజలు , చిన్నారులు కేశవ తో సెల్ఫీలు దిగారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరు కూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని విసి హాలులో జిల్లాలో మత్తు పదార్థాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై.. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి యాక్షన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల మూల సరఫరా రవాణాను అరికట్టేందుకు జిల్లాలో పటిష్టమైన నిఘా చర్యలు అవలంబించాలని తెలిపారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లను లక్ష్యంగా చేసుకుని సరఫరా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని.. మాదకద్రవ్యాలు విక్రయాలు జరిగే చోట గట్టి నిఘా ఉంచాలన్నారు. మాదకద్రవ్యాల బారిన పడిన బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించాలని పోలీస్ శాఖకు సూచించారు. బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు పునరావాసం కల్పించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి స్కూల్స్, కాలేజ్ లలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రతి మెడికల్ షాప్ నందు సీసీ టీవి కెమెరాలు ఏర్పాటు చేసి.. నిషేధిత మందుల అమ్మకాలను అరికట్టడంతో పాటు.. 18 సం లోపు బాలలకు డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులు ఇవ్వబడవు ! అన్న సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక ప్రాచుర్యం ఉన్న సామాజిక మాధ్యమాల్లో... డ్రగ్స్ నిరోధకంపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామ స్థాయిలో ఆశ వర్కర్, మహిళా పోలీస్, ఏ.ఎన్. ఎం., అంగన్వాడీ వర్కర్స్ ల సహకారంతో.. మత్తు పదార్థాల వినియోగంపై పర్యవేక్షణ చేయాలన్నారు. స్కూల్స్ మరియు కాలేజ్ ల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి మత్తు పదార్థాలు అమ్మకుండా చూడాలన్నారు.

**ఎన్‌డిపిసి యాక్ట్ కింది 109 కేసులు :.. జిల్లా ఎస్పీ**

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్.డి.పి.సి. యాక్ట్ ప్రకారం... 2022 నుండి ఇప్పటి వరకు జిల్లాలో 109 కేసులు నమోదయ్యాయని అందుకు సంబంధించి 448. మండింజ్ అరెస్ట్ చేసి వారి నుండి 662.455 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 2025 సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటి వరకు 18 కేసులకు సంబంధించి 53 మంది అరెస్ట్, 27.291.కిలోల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## గణపతి బప్పా మోరియా..



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** గణపతి బప్పా మోరియా... అంటూ ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలోని పలువురు వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకులు శుక్రవారం మూడవ రోజు గణపయ్యకు నిమ జ్జన మహొత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా పేలు ళ్లు, డప్పు వాయిద్యాల నడుమ రంగులు చల్లుకుంటూ ఆనందంగా స్వా మి వారి పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. కాగా నిమజ్జనం నిర్వహించే కామనూరు బ్రిడ్జ, అల్లాడుపల్లె కుందూ వద్ద పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## చౌడమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు

**ముఖ్యఅతిథిగా జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి**



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం చౌడేశ్వరమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఘనంగా నిర్వహించగా ఆలయ నిర్వాహకులు ఆహ్వానం మేరకు పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లత ముఖ్య అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా పులివెందుల జడ్పిటిసి మా రెడ్డి లతరెడ్డి ఆటపాటలు నిర్వహించి. అందులో గెలుపొందిన వారికి పట్టుచీర బహుమతిగా బహూకరించడం జరిగింది.చౌడేశ్వరి తల్లి యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని లడ్డువేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ వేలంపాటలో వినాయకుడి లడ్డును డాక్టర్ గన్నామంతి సాయికుమార్ (ఫిజియోథెరపీ ) లడ్డు వేలంపాటలో పాల్గొని 15300 రూపాయలతో లడ్డు గెలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు శోభారాణి మాట్లాడుతూ "తెలుగు భాష విశిష్టత కలిగినది. అన్ని భాషలకంటే మాధుర్యమున్న, శ్రావ్యత కలిగిన భాషగా తెలుగు నిలిచింది. అందువల్ల ప్రతి ఒక్క విద్యార్థి తె లుగు భాషను గౌరవంగా భావించాలి. భాషపై ప్రేమ, మమకారం కలిగి, ప్రతి సంవత్సరం తెలుగు భాషా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరు పుకోవాలి," అని పేర్కొన్నారు. తదుపరి విజేత విద్యార్థులకు బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు నాగార్జునయ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

**పాపాగ్నినగర్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం**

**గ్రామ ప్రజలతో – డిఎం హెచ్ ఓ నాగరాజు**



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని పాపాగ్నినగర్ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు, జిల్లాలో ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు, ఈ కార్యక్రమాన్ని వల్లూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చేపట్టారు, ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు, ఏఎంఒ జి. వెంకటరెడ్డి పాల్గొని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, అనంతరం స్థానిక ప్రజలకు ఫ్రైడే డ్రై డే యొక్క అవసరాన్ని వివరించి, అవగాహన కల్పిస్తూ వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా దోమల ఉధృవానికి అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశముండటంతో, దోమల ద్వారా వ్యాపించే డెంగీ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా వంటి ప్రాణాంతక వ్యాధులపై అవగాహన కల్పించారు, నీటి నిల్వలు దోమల గ్రుడ్లు పెడేందుకు అనుకూలమవుతాయని పేర్కొన్నారు, పాత టయర్లు, ఉపయోగించని కూలర్లు, మూతలేని నీటి ట్యాంకులు, ప్లాస్టిక్ కప్పులు, పూల కుండీలు వంటి వాటిలో నీరు నిల్వకుండా చూడాలన్నారు, ప్రజలు వారానికి ఒకసారి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి రోజు ఉపయోగించే నీటి తొట్టెలను శుభ్రపరచి ఆరబెట్టి వాడుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఫణీంద్ర, జిల్లా మలేరియా కార్యాలయం నుండి సబ్ యూనిట్ అధికారి సి మురళీ, సూపర్వైజర్లు సుధాకర్, మమ్మత, సి హెచ్ ఓ దీపికా, హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎఎన్ఎమ్‌లు మంగమ్మ, జయమ్మ, ఆశా వర్కర్లు చౌడమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గిడుగు రామ్మూర్తి తెలుసు భాషోద్ధారకుడు

**– జగన్, చంద్రబాబు తెలుగుభాష విధ్వంసకులు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషోద్ధారకుడని సిఎం చంద్రబాబు, మాజీ సిఎం జగన్ తెలుగు భాష విధ్వంసకులుగా తయారు కావడం దురదృష్టకరం, శోచనీయం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ తెలుగుభాష ఉద్ధరణ కోసం జీవితమంతా కృషి చేశారన్నారు. తెలుగుభాష 2500 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం కలిగిన అతి ప్రాచీనమైన భాష అన్నారు. తొలి తెలుగు శాసనం కడప జిల్లాలో ఎర్రగుంట్ల సమీపాన కలమల్ల గ్రామంలో లభించడం జిల్లాకే గర్వకారణమన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు ప్రస్తుతించారన్నారు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం 2019 ఏడాది జీఓ 85 జారీ చేయడం చారిత్రక తప్పిదమన్నారు. ఆ జీఓ ను రద్దు చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం కొనసాగించడం మరో చారిత్రక తప్పిదమని తులసిరెడ్డి అన్నారు. ఆ జీఓ ను రద్దు చేయాలని, తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత విద్యలో, ఉద్యోగాల్లో రెండు శాతం అదనపు మార్కులు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, బద్రీ, వేమా రాజా తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అస్తవ్యస్తంగా ట్రాఫిక్... అవస్థల్లో ప్రజలు

**కడప అప్సర థియేటర్ సర్కిల్లో వాహనదారులు తికమక**

**– సంవత్సరాలు గడుస్తున్న సర్కిల్ నిర్మాణానికి నోచుకోని వైనం – మొద్దు నిద్రలో కార్పొరేషన్ అధికారులు**



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని అప్సర థియేటర్ దగ్గర అస్తవ్యస్త ట్రాఫిక్ తో తరచు వాహనాల రద్దీతో ప్రమాదాల సైతం జరుగుతున్నాయి, కార్పొరేషన్ ఆఫీసుకు కిలోమీటర్ దూరంలో ఉన్న అప్సరా థియేటర్ ముందు సర్కిల్ నిర్మాణం జరగకపోవడంతో నగరవాసులు అధికారులపై మండి పడుతున్నారు, ఆర్టీసీ బస్టాండ్ అప్సర థియేటర్ పోయే రహదారి పై బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహంతో ఒక సర్కిల్ మరి కాస్త ముందుకొస్తే వై జంక్షన్ లో ఒక సర్కిల్ ఉంది, అక్కడనుండి అప్సర థియేటర్ వరకు డివైడర్ ఏర్పాటు చేసి పూల మొక్కలతో నిర్మాణం చేసి ఉన్నారు, అప్సర థియేటర్ ముందు భాగాన సర్కిల్ నిర్మాణం లేకపోవడంతో అటు పాత బస్టాండ్ నుండి సబ్ జైలుకు వెళ్లే వాహనాలు, ఇటు ఆర్టీసీ బస్టాండ్ నుండి తిరుపతికి వెళ్లే వాహనాలు, ఇటు సబ్ జైలు నుండి పాత బస్టాండ్ కు వెళ్లే వాహనాలు, అన్ని ఈ థియేటర్ వద్దకు రాగానే ఎటువైపు నుంచి ఏ వాహనం దూసుకు వస్తుందో అర్థం కాని పరిస్థితిలో వాహనదారులు తికమకపడుతూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి నిత్యం వేలాదిమంది తిరిగే ఈ రహదారి ఇప్పటివరకు సర్కిల్ లకు నోచుకోకపోవడంతో సామాన్య ప్రజల సైతం ఆ ప్రాంతానికి వచ్చేసరికి దిక్కుతోచని పరిస్థితుల్లో ఇబ్బందులకు గురవుతున్నారు, నిత్యం జిల్లా అధికారుల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు ఏ ప్రాంతానికి వెళ్లాలన్న ఆ ప్రదేశం నుండే వెళ్లే పరిస్థితి ఉంది, అయినా కూడా అక్కడ సర్కిల్ నిర్మాణానికి ఏ ఒక్కరు ఆలోచించకపోవడం చాలా దారుణమని నగర వాసులు మండిపడుతున్నారు, ఈ మధ్యకాలంలో కార్పొరేషన్ అధికారులు పలుదపాలుగా సర్వే నిర్వహించడం చూసి ప్రజలు ఒక వంతు ఆశగా ఎదురు చూశారు, చివరికి చూస్తే రాజకీయ పలకబడులతో నిర్మించాల్సిన సర్కిల్ ఆగిపోయింది అన్న అపవాదులు వినిపిస్తున్నాయి, ఎన్నికల రోజుల్లో మాత్రం రాజకీయ నాయకులు తన పబ్బం గడుపుకునేందుకు అనేక హామీలు గుప్పించి పదవి అలంకరించిన తర్వాత ఆ మాటలను గాలికి వదిలేయడంతో కడప నగరం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు తయారయిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి, ఇప్పటికైనా నగరవాసులకు కల్పించాల్సిన కనీసం మౌలిక వసతులు అందించాలని అటు రాజకీయ నాయకులను కార్పొరేషన్ అధికారులను వేడుకుంటున్నారు, త్వరగా అప్సర థియేటర్ దగ్గర సర్కిల్ నిర్మాణం ఏర్పాటు చేసి వాహనదారులకు ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు,

## పండుగల వేళ అవస్థలు

పండుగల వేళ అప్సర థియేటర్ ప్రాంతంలో పూలు, పండ్లు, మామిడి ఆకులు విక్రయాలు జోరుగా సాగుతాయి, శివారు గ్రామాల రైతులతో స్థానిక వ్యాపారులు రోడ్డుపైనే పూలు ఆకులు కుప్పగా పోసి విక్రయిస్తుంటారు, తోపుడుబండ్లపై పండ్ల విక్రయాలు జరుగుతాయి, రోడ్డు మరింత ఇరుకుగా మారి ట్రాఫిక్ స్తంభిస్తుంది, ఇక్కడ సర్కిల్ నిర్మాణం జరిగితే ప్రజలకు, వాహనదారులకు ఇలాంటి కష్టాలు నుండి బయటపడతారు,

# ఘనంగా తెలుగుభాషా, క్రీడా దినోత్సవాలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు ఇంచార్జ్ హెచ్ఎం శ్రీనివాసుల రెడ్డి అన్నారు. శుక్రవారం ఆ దినోత్సవాల సందర్భంగా స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వీరి చిత్రపటాలకు పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ఇంచార్జి హెచ్ఎం మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగుభాషకు చేసిన సేవలు, కృషికి ఆయన జన్మదినం రోజును తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. అలాగే ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. తెలుగుభాష, క్రీడల పట్ల మక్కువ చూపాలని, ఉన్నతమైన ఆశయాలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, కృష్ణవేణి, పద్మజ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రమీల తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవ తత్పరునికి కేంద్ర ప్రభుత్వ అవార్డు

**డాక్టర్ కోలా ప్రసాద్‌కు మదర్ తెరిసా హ్యూమానిటీ అవార్డు**

**ప్రజాసేవకే నా జీవితం అంకితం**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణానికి చెందిన దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్కాస్టింగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మదర్ తెరిసాహ్యూమానిటీ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా 2025 ఢిల్లీ క్యాబినెట్ మంత్రి మజీందర్ సింగ్ చేతుల మీద అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల ఆయన చాలా సంతోషంగా ఉందన్నారు. నేను చేసిన సేవ లను వారు గుర్తించి ఈఅవార్డు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇలా ఒటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టి ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకుంటానని ఆయన అన్నారు. ప్రజా సేవకే నా జీవితం అంకితం చేస్తానన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో “వ్యవహారిక తెలుగు పితామహుడు” అని పిలువబడే మహాకవి, మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల అర్పించారు. వాటిలో భాగంగా విద్యార్థులకు గిడుగు రామమూర్తి పంతులు జీవిత విశేషాలను ఉపాధ్యాయులు వివరించారు. ఆయన తెలుగు భాషను సులభంగా, సొంపుగా, అందరికీ అర్థమయ్యేలా వ్యవహారిక భాషలో బోధించాలన్న కృషి చేశారని విద్యార్థులకు తెలియజేశారు. పంతులు తెలుగు సాహిత్యాన్ని పాండిత్యభరితమైన “గ్రాంథికం” నుంచి విడదీసి, సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా సులభ తెలుగులో రచనలు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ సతీష్ ప్రభు అధ్యక్షత వహించి విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. భాష అనేది మన సంస్కృతి, మన గౌరవం, మన గుర్తింపు అని, ప్రతి విద్యార్థి తెలుగు భాషపై గర్వం కలిగి ఉండాలని సూచించారు. తెలుగు ఉపాధ్యాయురాలు భగీరథమ్మ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆమె విద్యార్థులకు గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషాభిమానాన్ని వివరించారు. పంతులు కృషి వల్లనే తెలుగు భాషలో సులభత, సహజత్వం, అందరికీ అర్థమయ్యే విధానం ఏర్పడిందని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తెలుగు భాషపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కొంతమంది విద్యార్థులు తెలుగు భాషపై వ్యాసాలు, కవితలు చదివారు.మొత్తానికి,ఈ వేడుకలు తెలుగు భాషా మహిమను,గిడుగు రామమూర్తి పంతులు కృషిని గుర్తు చేస్తూ,విద్యార్థుల్లో భాషా గౌరవం, భాషా పరిరక్షణ భావాలను పెంపొందించాయి.

# జాతీయ కీటక జనిత వ్యాధులపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి

## బద్వేల్ సబ్ - యూనిట్ ఆఫీసర్టి నరసింహా రెడ్డి



**బద్వేల్ మేజర్న్యూస్ :** జాతీయ కీటక జనిత వ్యాధులపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి అని బద్వేల్,.సబ్ - యూనిట్ అధికారి నరసింహా రెడ్డి తెలిపారు.ఫ్రైడే డ్రైడే, కార్యక్రమంలో భాగంగా శుక్రవారం,బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో, తోట్టి గారి. పల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో , జరుగుతున్న "ఫ్రైడే డ్రైడే "కా ర్యక్రమాన్ని, టి. నరసింహా రెడ్డి, పరిసీలించి, వైద్య సిబ్బందికి ప్రజలకు, అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, లార్వా ఫీవర్ సర్వే, నిర్వహించడం, తదుపరి ప్రజలకు, దోమల ద్వారా వచ్చు జ్వరాల గురించి, అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, "ఫ్రైడే డ్రైడే " కార్యక్రమం వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న, లార్వా సర్వే మరియు ఫీవర్ సర్వే ను పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు,తదుపరి ప్రజలను ఉద్దేశించి సబ్ యూనిట్ ఆఫీసర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు దోమ కాటుకు గురికాకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడుకోవాలని, తెలియచేసారు,తదుపరి దోమల వలన కలుగు జ్వరాలు, వాటి నివారణ,దోమల అభివృద్ధి అయ్యే ప్రాంతాలు, వాటి నివారణ పద్ధతులను తెలియచేయడం, తదుపరి సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ యందు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు జ్వరము, పచ్చ జ్వరము, మొదలగునవి రాకుండా ఉండాలంటే, ముందు దోమలను మనందరమూ కలసి కృషి చేస్తేనే నియంత్రణ చేయగలమని ప్రతి కుటుంభము ప్రతి శుక్రవారం, ఫ్రై డే డ్రై డే, పాటిస్తే, దోమలను, గ్రుడ్డు,లార్వా, ప్యూపా, దశలోనే చంపి వేయగలు గుతామని,విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించి, ఉద్యార్థులకు,ప్రజలకు తెలియచేశారు , దోమ కాటుకు గురి అయ్యి,వచ్చే జ్వరాలవల్ల, ఆర్ ఎం పి డాక్టర్స్, దగ్గరకు కు పోయి, ఖర్చులు పెట్టుకోవద్దని,ప్రజలకు తెలియచేసారు, తదుపరి డిప్యూటీ , హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, బి. యంగయ్య,ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, అందరూ కుడా, ఈ వర్షా కాల సీసన్ లో దోమలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి, ప్రజలు ఎవ్వరు కూడా దోమ కాటుకు గురి కాకుండా చూసుకోవాలని, ఎటువంటి జ్వరం వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తోట్టి గారి పల్లె, కానీ,సి హెచ్ సి, బద్వేల్ లో వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని, వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని,హాస్పిటల్స్ లో అన్ని రకాల పరీక్షలు, మరియూ మందులు ఉచితమని, ప్రభుత్వం ఉచితముగా అందించే సేవలను అందరూ ఉపయోగించు కోవాలని, పరిసరాలు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి వక్కరు పాటించాలని తెలియచేసారు,, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, బి. యంగయ్య , ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంఎస్, ఎం ఎల్ హెచ్ పి ఎస్ ప్రతి దినము గ్రామములో, పర్యటన చేస్తూ,ప్రజలకు 'ఫ్రైడే డ్రైడే 'గురించి పూర్తి అవగాహన కల్పిస్తూ, ప్రతి ఇంటిలో ఆశా కార్యకర్త లార్వా సర్వే సక్రమంగా, చేస్తూఉంటే, దోమల అభివృద్ధిని నివారించ వచ్చు అని తెలియచేసారు. తదుపరి,, లార్వా బ్రీడింగ్ ప్లేసెస్ గుర్తించి,అబేట్ మందును ఆశాకార్యకర్తల చేత పిచికారీ చేయించారు, దోమలను నియంత్రించే పద్ధతులను, లార్వా అభివృద్ధి అయ్యే ప్రాంతాలను చూపించి, తెలియచేశారు, యే ప్రాంతములో అయినా జ్వరాలు వచ్చిన వెంటనే వైద్యాధికారులకు తెలియ చేయాలని, ప్రతి వక్కరు వైద్య సిబ్బంది రక్త నమూనాలను సేకరించి ప్రతి బుధవారం, శనివారం, తప్పకుండ లేబోరేటరీకి పంపాలని జ్వరం వచ్చిన ప్రతి వక్కరు రక్త పరీక్షలు చేయించు కునేట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బంది కి తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, బి. యంగయ్య, హెల్త్ అసిస్టెంట్స్ వీరిజనార్ధన్ రావు , శ్రీరామయ్య, ఏఎన్ఎంఎస్ నాగరాజామని, చైతన్య, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, వారి బృందం, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,.

# పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి

### రాత్రిపూట వెలగని వీధి దీపాలు ఇబ్బందుల్లో ప్రజలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పై నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనాల ఖాదర్, శివ కళ్యాణ్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో రాత్రి సమయంలో వీరిదీపాలు చాలా చోట్ల వెలక్క ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. డ్రైనేజీలపై మూతలు లేక వాహనదారులు పాదాచారులు అందులో పడుతున్నారన్నారు. మరికొన్నిచోట్ల డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందన్నారు. పట్టణములో కొన్ని వార్డులలో మూడు రోజులకు నాలుగు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయన్నారు. నీటి సమస్య కూడా తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి పూర్తిస్థాయిలో వీధి దీపాలు వెలిగే విధంగా, డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని వారి కోరారు. ఈ సమస్యపై పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి తో కలిసి కమిషనర్ ను కలవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు, విక్రమ్, నాగరాజు, సందీప్, గోవర్ధన్, షరీఫ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బుచుపల్లెలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**తొండూరు మేజర్న్యూస్ :** తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుచుపల్లె గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమం మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, డ్రైడే పాటించే విధానం గురించి తెలియజేస్తూ మన ఇంటి లోపల, బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గ్రుడ్డు పెట్టును. దోమ గుడ్డు నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పట్టును. లార్వా దోమగా మారకముందే ఏడవ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి బాగా ఆరబెట్టవలెను. బాగా ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకొనవలెను. అలా చేయడం వలన లార్వా దశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును. ఇది ఖర్చు లేని విధానమే సులభముగా చేసుకొనవచ్చును. ఎలాంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణ కలుషితం ఉండదు. ఊర్లో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించడం వలన దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను సమర్ధ వంతంగా అరికట్టవచ్చును అని రాత్రి పూట తప్పని సరిగా దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సతీష్ కుమార్, సెహనాజ్ బేగం ప్రజలు పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నెలో అక్షర ఆంధ్ర - ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం




**చింతకొమ్మదిన్నె మేజర్న్యూస్ :** శుక్రవారం చింతకొమ్మదిన్నె మండల వెలుగు కార్యాలయంలో "అక్షర ఆంధ్ర - ఉల్లాస్ " కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జి ఎంపిడిఓ వెంకట సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, గ్రామాలలోని నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా మార్చే పనిలో వాలంటీర్ టీచర్ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. అందరూ సమిష్టిగా, నిబద్ధతతో పని చేసి, గ్రామ సమాజంలో విద్యా ప్రబోధానికి తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ శిక్షణలో ఏ. పి. యం సి. వి. ఆర్.రాజు , ఏ. పి. ఓ రామాంజుల రెడ్డి , యం. ఈ. ఓ. రమాదేవి , సి. సి.లు, వి. వో.ఏ.లు మరియు వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.

# మాతృభాష మాధుర్యం ఎనలేనిది

### తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసిన మహాకవి, గిడుగు వెంకట రామమూర్తి

### తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



**పులివెందుల మేజర్న్యూస్ :** తెలుగు భాష అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన మహాకవి, జాతీయతావాది, గొప్ప విద్యావేత్త గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ శాసన మండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంతులు తెలుగు భాషను ప్రజలకు దగ్గర చేయడానికి, వ్యావహారిక తెలుగును ప్రోత్సహించడానికి చేసిన కృషి అపారమైనది. ఆయన ఆలోచనలు, సేవలు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతాయని తెలియజేసారు. ఈ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మనందరం మన మాతృభాష పట్ల గౌరవం, ప్రేమ పెంపొందించుకొని, తెలుగు భాషను తరతరాలకు అందించే బాధ్యతను తీసుకుందాంమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆనకట్ట కేసీ కెనాల్ రోడ్డుపై గోడ నిర్మాణం

### - ప్రమాదకర ప్రాంతాన్ని సురక్షితంగా మార్చిన పోలీస్ - ప్రజల హృదయాలు గెలుచుకున్న పోలీస్ శాఖ సేవ - శభాష్ పోలీస్ అంటున్న - ఎస్సై పెద్ద ఓబన్న సేవా దృక్పథం



**వల్లూరు మేజర్న్యూస్ :** మండల పరిధిలోని ఆధినిమాయపల్లి ఆనకట్ట, కేసీ కెనాల్ కాలువపై ఉన్న రోడ్డు సైడ్ గోడ గతంలో ఎప్పుడు కూలిపోయింది, ఎన్నో రోజులుగా ఈ గోడను ఇరిగేషన్ వారు గానీ ఎవరు పట్టించుకోలేదు, ఈ రోడ్డుపై అధిక సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, కార్లు నిత్యం ప్రయాణించగా, ఇది అనేక గ్రామాల ప్రజలకు ప్రధాన రవాణా మార్గం కావడంతో ప్రమాదం పొంచి ఉంది, అంతేకాకుండా ఆదినిమాయపల్లి ఆనకట్ట అందాలను చూడటానికి కడప జిల్లా నలుమూలల నుంచి కూడా ప్రజలు తరలివస్తుంటారు, గోడ కూలిపోవడం వల్ల వాహనదారులకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడే పరిస్థితిని గమనించిన వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న ఆలస్యం చేయకుండా తానే స్వయంగా ఎస్సై ఆధ్వర్యం చేపట్టి గోడను తిరిగి నిర్మించే చర్యలు చేపట్టారు, కేవలం కూలిపోయిన భాగమే కాకుండా, పాడుగా ఉన్న మిగిలిన గోడను కూడా బలోపేతంచేయించారు, రాత్రివేళ వెళ్లేటప్పుడు ఇబ్బందికరంగా లేకుండా లైటింగ్ ఏర్పాటు కూడా చేశారు, ఈ చర్య వల్ల ఆ ప్రాంతంలో ప్రయాణించే వాహనదారులు మరియు స్థానికులకు భద్రత కలిగింది, ఎస్సై యొక్క చొరవను చూసిన స్థానిక గ్రామస్తులు, శభాష్ పోలీస్ అంటూ ప్రశంసలు కురిపించారు, పోలీస్ శాఖ కేవలం చట్టాన్ని అమలు చేయడానికే కాదు, ప్రజల ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటున్నారని, వల్లూరు పోలీసులు నిరూపించారు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎస్సై పెద్ద ఓబన్నకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పోలీస్ సేవలను మరువలేనివిగా కొనియాడారు..

# ఘనంగా తెలుగు భాష దినోత్సవం




**కడప ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, కడప నందు తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీమతి జ్ఞానేశ్వరి గిడుగు. రామమూర్తి చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. గిడుగు రామమూర్తి తెలుగు వ్యవహారిక భాష కొరకు చేసిన కృషిని తెలుగు అధ్యాపకుడు చంద్రమౌళి కొని యాడారు . ఈ కార్యక్రమంలో హబీబుల్లా, ఎన్ఎస్ఎస్ అధికారి రాజారావు, శ్రీరాముల రెడ్డి,సుధాకర్ రెడ్డి, పద్మావతి, సుజాత, యోగీశ్వర్ రెడ్డి, అమృతరాజు, రామసుబ్బయ్య ,సుధాకర్ రాజ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# కూటమి పాలన అరాచక పాలన

## అధైర్య పడవద్దు మనకు మంచి రోజులు వస్తాయి

### - ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం - ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అరాచకాలకు అన్యాయాలకు అక్రమ కేసులకు దుర్మార్గాలకు నిలయంగా మారిందని, చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సంపూర్ణంగా నెరవేర్చలేదని, రాష్ట్ర ప్రజలంతా కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకత చూపిస్తున్నారని, వైకాపా కార్యకర్తలు నాయకులు ఎవరు అధైర్పడవద్దని మనకు దగ్గరలోనే మంచి రోజులు వస్తాయని పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పులివెందుల జగన్ క్యాంప్ కార్యాలయంలో ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తన వద్దకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల నుండి పలు వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు సిఫార్సు చేసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తున్నాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 14 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. 14 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు. కూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి వెన్నుపోటు ప్రభుత్వాన్ని




గద్దెనెక్కించిన రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ ప్రజలు వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్కేవ్యాలీలో భారీ గణపతి ప్రతిష్ట

### - సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో భారీ గణపతిని ప్రతిష్టించారు. విధ్యార్థుల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని కొన్ని గ్రామాలలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామపంచాయతీలో గణేష్ నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా మండలంలో కొన్ని గ్రామాలలో మరియు చెన్నారెడ్డి పల్లె గ్రామంలో గణేష్ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో గణేష్ లడ్డూ కొండా రమణారెడ్డి 50 వేలు మరియు కలశం 6వేలకు ఎలకరి కొండయ్య కైవసం చేసుకున్నారు అనంతరం గణేష్ ఊరేగింపు జరిగింది ఈ ఊరేగింపులో ముల్లపాటి ప్రసాద్ కోలాట బృందం అందరిని ఆకట్టుకుంది బ్యాండ్ మేళాలతో పిల్లలు మహిళలు గ్రామ ప్రజలు రంగులు వేసుకుంటూ మండలంలోని కొన్ని గ్రామాలలో చెన్నారెడ్డి పల్లె పురవీధుల గుండా ఊరేగింపు కొనసాగింది మధ్యాహ్నం కొండా వెంకటరెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కోలాట భజన చూసేందుకు చుట్టుపక్క గ్రామ ప్రజలు తండోప తండాలుగా వచ్చారు అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు ఎటువంటి సంఘటన జరగకుండా కలసపాడు ఎస్ఐ ఎల్ తిమోతి గట్టి బందోబస్తు నిర్వహించారు.

## సకాలంలో స్వామిత్వ సర్వే చేయాలి

### డి ఎల్ పి ఓ నూర్జహాన్



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** గ్రామాలలో నివాస గృహాలకు సంబంధించి స్వామిత్వ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని జమ్మలమడుగు డివిజనల్ పంచాయతి అధికారి నూర్జహాన్ సచివాలయ సిబ్బందికి సూచించారు శుక్రవారం కొర్రపాడు,ఏర్వపాళెం గ్రామపంచాయతి లలో స్వామిత్వ సర్వేను తనిఖీ చేశారు ఈ సర్వే ద్వారా గ్రామాలలో ఇండ్లకు సంబంధించిన యాజమాన్య హక్కులపై న్యాయపరమైన ధ్రువీకరణను ఇవ్వడం జరుగుతుం దన్నారు స్వామిత్వ సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డిషాకిర్అలీఖాన్ గ్రామపంచాయతికార్యదర్శి కపిరాజు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాషాదినోత్సవం మరియు క్రీడాదినోత్సవం వేడుకలు




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మహాత్మజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఒనిపెంట నందు శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం వేడుకలు ప్రధానోపాధ్యాయులు వి. నిర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయరాలు మాట్లాడుతూ తెలుగు భాష అమ్మ పలికిన భాష అమృతం చిలికే నా తెలుగు భాష కోటి కాంతులు ఒలుకు నా తెలుగు భాష రాయలు మెచ్చిన భాష రాగాలెన్నో పలుకు నా తెలుగు భాష జగతికి మెచ్చిన భాష జాతీయాలు నిండిన నా తెలుగు భాష అని అందులో భాగంగా కోలాటాలు, నృత్య ప్రదర్శనలు, డ్రామాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాళ్లు టి. యస్. దస్తగిరమ్మ, కె. రాజేశ్వరి, బి. ప్రత్యూష, మరియు ఇతర ఉపాధ్యాయురాళ్లు పాల్గొని పిల్లలని అభినందించడం జరిగింది.

## మై భారత్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** క్రీడల ద్వారా శారీరక,మానసిక స్థితిని పటిష్టంగా ఉంచుకోవాలని బాలాజీ నగర్ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ అన్నారు. శుక్రవారం నగరంలోని బాలాజీ నగర్ మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర ) ఆధ్వర్యంలో యూత్ హాస్టల్ గ్రౌండ్ నందు జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా మహిళలకు మ్యూజికల్ చై ర్స్, లెమన్ స్పూన్ గేమ్ సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మి దేవి ఆధ్వర్యంలో నడపబడుతున్న కుట్టు శిక్షణ కేంద్రం యువతులు పాల్గొని విజేతలుగా నిలిచారు. అనంతరం యూత్ హాస్టల్ గ్రౌండ్ లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో బాలాజీ నగర్ బాలాజీ నగర్ టీం విజేతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరిముల్లా, సుబ్బయ్య, మై భారత్ వాలంటీర్లు రేవంత్, గురు శేఖర్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ టీచర్ గా ఎంపికైన దుగ్గినేని గురప్ప

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు సచివాలయం లో వెల్ఫేర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ స్కూల్ అసిస్టెంట్ (ఫిజిక్స్) టీచర్ గా మెరిట్ లిస్ట్ లో 8 వ ర్యాంక్ (76.04 మార్కులు సాధించిన దుగ్గినేని. గురప్ప కు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. గతం లో కలసపాడు మండలం నందు ఉపాధి హామీ డిపార్ట్మెంట్‌లో టెక్నికల్ అసిస్టెంట్‌గా చేరి తర్వాత సచివాలయం జాబ్స్ మెరిట్‌లో సెలెక్ట్ అయి వెల్ఫేర్ అసిస్టెంట్‌గా రాజుపాలెం సచివాలయంలో 5 సంవత్సరాలు విధులు నిర్వర్తించాడు . ఈయ న ప్రస్తుతం కలసపాడు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుండగా ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో మెరిట్ మార్కులు సాధించి స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ టీచర్ గా మెరిట్ లిస్టులో 8వ ర్యాంకు సాధించారు దీంతో ఒక్కసారిగా డీఎస్సీలో ప్రాధాన్యతను చూపించి తనదైన శైలిలో డీఎస్సీలో తన ఆశయాన్ని నెరవేర్చుకున్న వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం కలసపాడు సూర్య న్యూస్ రిపోర్టర్ తో మాట్లాడుతూ నేను చాలా నిరుపేద కుటుంబం చెందిన దుగ్గినేని నాగయ్య, లక్ష్మమ్మ కుమారుడు పేద రైతు కుటుంబంలో జన్మించి 1 నుండి 10 వ తరగతి వరకు చెన్నారెడ్డి పల్లె ఆర్‌సిఎం హై స్కూల్ నందు చదివాను అనంతరం ఎంఎస్సీ బీఈడీ క్రిస్టియన్ మిషనరీ పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు క్రిస్టియన్ మైనారిటీ స్కూల్స్ నందు విద్యాభ్యాసం చేశానన్నారు ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో 8వ ర్యాంకు సాధించి నందుకు ఎంతో సంతోషం గా ఉన్నదని ఇలాంటి సందర్భాన్ని నేను ఎప్పుడూ ఊహించ లేదని దీని కంతటికి నా భార్య అయిన రాధమ్మ ప్రోత్సాహము సహకారము నన్ను ఈ స్థాయిలో నిలిపిందని ఆయన ఆత్మీయ అభిమాని నా సతీమణి రాధమ్మ ముగ్గురు పిల్లల నేను ఎంతో ఋణ పడి



ఉంటానని . ఏ స్థాయి లో ఉన్నప్పటికీ నేను చదివిన పాఠశాల విద్య నుండి ఉన్నత స్థానం వరకు ఎల్లప్పుడూ మది లో ఉంచు కొంటానని నాపై అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గణనాథుడి సేవలో ఎంపీ

## వినాయక మండపాలను దర్శించుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి






**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పులివెందుల పట్టణంలోని పలు వినాయక మండపాలను ఎంపీ అవినాష్ రెడ్డి సందర్శించి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గణనాథుని ఏర్పాటు చేయడం జరిగింది. కౌన్సిలర్ కోడి రమణ, పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి ల ప్రత్యేక ఆహ్వానం మేరకుఎంపీ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, హాజరయ్యారు ముందుగా వారికి బాన సంచార, మేల వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికి గజమాల దృశ్యాలతో సత్కరించి అనంతరం వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి గణనాథులు వద్ద హాజరైన ప్రజలతో ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరిస్తూ ప్రతి ఒక్కరిని పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండపాలలో ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకుని పూజలు నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తోందని ప్రజల వద్ద పిల్లలతో అప్యాయంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైకాపా పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి, కౌన్సిలర్ రాజశేఖర్, వైకాపా నాయకులు రవి, జస్వంత్ నాని, కనక, చంద్రమౌళి, అంబకపల్లి నారాయణస్వామి,ఓ రసూల్, వార్డు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కి నష్టం వాటిల్లితే సహించేది లేదు

## ఇంతవరకూ అజెండా రూపొందించకపపోవడం వెనుక ఆంతర్యమేమిటి – మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ కి నష్టం వాటిల్లితే సహించేది లేదని మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహణ విషయంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి తనకు సంబంధం లేని విషయంలా ప్రవర్తిస్తున్నారని, 29 వ తేదీకి కూడా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారనే అంశం పై స్పష్టత లేదని, కనీసం కమిషనర్ ఇంతవరకూ అజెండా రూపొందించకపపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ విషయమై తాను స్వయంగా ఫోన్ చేసినా మున్సిపల్ కమిషనర్ స్పందించలేదన్నారు. ఈనెల 14వ తేదీనే మున్సిపల్ ఛైర్మన్ కమిషనర్ కు సీసీ ద్వారా అంశలు సమావేశం నిర్వహించాలని లేఖ పంపామని, గతంలో కూడా ఈ విధానమే అమలులో వుందని తెలిపారు. కోట్ల విలువచేసే ఎగ్జిబిషన్, మార్కెట్ అంశాలు చర్చించాల్సి వుందని, వచ్చే నెలలో ఎగ్జిబిషన్ పై చర్చించలేమని తెలిపారు. ఎగ్జిబిషన్ ఎవరికి కట్టబెట్టాలని కమిషనర్ ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు పాతకోట బంగారుమునిరెడ్డి, సి.ఎస్. ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మిదేవి, పాతకోట మునివంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ రంగాలకు

## రుణాల మంజూరు చేయండి! – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలతో ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కృషి చేయండి – జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు మంజూరు కు బ్యాంకర్ల చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు డిసిసి/డిఎల్ ఆర్ సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి కి విరివిగా రుణాలు మంజూరు కు బ్యాంకర్ల చొరవ చూపాలనన్నారు. సకాలంలో క్రాప్ లోన్ లు మంజూరు చేయాల నన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రాధాన్యతా రంగానికి సంబంధించి రూ.17603.11 కోట్లు ఋణాలు మంజూరు లక్ష్యం కాగా..2025 జూన్ 30 నాటికి రూ.5870.08 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇందులో క్రాప్ లోన్ ల మంజూరు లక్ష్యం రూ.12820 కోట్లకు రూ.4526.72 కోట్లతో 35.30 శాతంలో కలమన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరం లో బ్యాంకు లింకేజ్ రుణాల లక్ష్యం రూ.1016.49 కోట్లు కాగా.. ఇప్పటి వరకు రూ.424.86 కోట్లు మంజూరు చేశామన్నారు. జిల్లా లో వన్ ఎస్ హెచ్ జి – వన్ ఎంటర్ప్రెనుర్ లో భాగంగా మహిళల ఆర్థిక స్వావలంబన కు రుణాలు మంజూరుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతూ రుణాలు మంజూరు చేస్తున్నామనన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాలు అయిన ఉద్యాన వన,పట్టు పరిశ్రమ,పశు సంవర్ధక, సంబంధిత శాఖలు బ్యాంకర్లు తో సమన్వయం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరం నకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి కల్పన కు అమలు చేస్తున్న పథకాల నిమిత్తం అందిన దరఖాస్తులను బ్యాంకర్స్ సకాలంలో పరిశీలించి అర్హులందరికీ రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాల నన్నారు. ఈ సమావేశంలో ఎల్డీఎం జనార్ధనం, డి ఆర్ డి ఎ, మెప్మా పిడి లు డా.రాజ్య లక్ష్మీ,కిరణ్ కుమార్,జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు చంద్ర నాయక్, రవి చంద్ర బాబు, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ లక్ష్మీ తులసి, నాబార్డ్ డిడిఎం విజయ విహారి, ఆర్ ఎం ఎస్ బి ఐ కృష్ణ కిషోర్, వివిధ బ్యాంకు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

## వైద్యునికి సూచనలు, సలహాలు ఎమ్మెల్యే చైతన్య రెడ్డి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** శుక్రవారం నాడు కమలాపురం శాసనసభ్యులు పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా డాక్టర్ జె వి వి ప్రసాద్ తో ఆయన మాట్లాడుతూ రోజుకు ఎంతమంది అవుట్ పేషెంట్స్ వస్తుంటారు, ఎటువంటి వ్యాధులతో వస్తారు, ఎంతమంది ఆరోగ్య సిబ్బంది ఉన్నారు అని ప్రశ్నిస్తూ, ల్యాబ్ కు సంబంధించిన గదులు, మరియు రోగుల గదులు అపరిశుభ్రంగా ఉన్నాయని వాటిని సరి చేసుకోవాలని సలహా ఇచ్చారు... ఇక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శాసనసభ్యునితో మాట్లాడుతూ నీటి కొరత ఇక్కడ ఎక్కువగా ఉందని రెండు మూడు రోజులకు ఒకసారి నీరు వస్తాయని ఇబ్బందికరంగా ఉందని చెప్పగా ఆయన వెంటనే సర్పంచ్ తో సమస్యను సరిచేయాలని చెప్పారు... ఆయన వెంట మండల తహసీల్దార్ అనురాధ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎస్. పి. జి. ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వైష్ణవి స్కూల్‌లో జాతీయ క్రీడ దినోత్సవం

## దేశభాషలందు తెలుగు లెస్స



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల లోనిశ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణంలో జాతీయ క్రీడా మరియు తెలుగు భాష దినోత్సవం ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ జాతీయ మరియు అంతర్జాతీయ భాషలలో తెలుగు భాష ఎంతో మాధుర్యంగా ఉంటుందని, గ్రాంధిక భాషలో ఉన్న విద్యా విధానాన్ని ప్రజల భాషలోకి తెచ్చిన మహనీయుడు మన గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారు. ఆయన కృషివలన వ్యవహారిక భాషలోనే విద్య నేర్చుకుంటున్నాం. అందుకే శ్రీ కృష్ణ దేవరాయలు అన్నారు. "దేశభాషలందు తెలుగు లెస్స" అని గిడుగు రామ్మూర్తి జన్మదిన సందర్భంగా తెలుగు భాష దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. అలాగే మేజర్ దయాచంద్ భారత్ తరపున హాకీ క్రీడలో బాగా రాణించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. ఆయన పుట్టిన సందర్భంగా ఈరోజు మన జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నాం. కావున ప్రతి ఒక్కరూ చదువుతోపాటు ఆటల్లో కూడా బాగా రాణించాలని తెలిపారు. దీనిలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ మన మాతృభాషలో బాషిస్తూ ఇతర భాషను కూడా నేర్చుకోవాలి అని అలాగే ఆటలు అనేవి మన శరీర,మానసిక ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆటపోటలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జ్ కేశవరాయుడు, సీబీ.ఎస్.ఈ. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి నమిత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మానవత్వం కోసం మేం సిద్ధం మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఎద్దుల రెడ్డెప్ప అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు రాకపోవడంతో 1 వ పట్టణ పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,మైకేల్ బాబు,ప్రసన్న కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తేనెలొలుకు భాష తెలుగు భాష

## - పాఠ్యపుస్తక ప్రచురణల రాష్ట్ర డైరెక్టర్ మధుసూదన్ రావు వెల్లడి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల యందు జరిగిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో పాఠ్య పుస్తక ప్రచురణల రాష్ట్ర డైరెక్టర్ మధుసూదన్ రావు పాల్గొని గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమానికి గిడుగు నాంది పలికారని, వాడుక భాష వ్రాత భాషగా ఉండాలని పరితపించిన మహానుభావుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారని తెలిపారు. ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్ అని పిలవబడే తెలుగు భాష విలక్షణమైన ప్రత్యేకతను కలిగి ఉన్నదని ఇతర భాషా పదాలను తెలుగు భాష తనలో ఇముడ్చుకుంటుందని తెలిపారు. మాతృభాష విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు.కడప మరియు అన్నమయ్య డీఈవోలు డాక్టర్ షేక్ శంషుద్దీన్ మరియు డాక్టర్ సుబ్రహ్మణ్యం లు మాట్లాడుతూ మాతృభాష మాధుర్యం ఎనలేనిదని, ఉగ్గుపాలతో నేర్చుకున్న భాష ఎంతో ఉన్నతమైందని తెలిపారు. మనలోని భావవ్యక్తీకరణను తెలియజేయడానికి మాతృభాషను మించిన సాధనం మరొకటి లేదని తెలిపారు. తెలుగు భాష బాగా నేర్చుకున్న వారు ఇతర భాషలను కూడా నేర్చుకోగలుగుతారని తెలిపారు. ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి మరియు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్



బాబు మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు వ్యవహారిక భాషోద్యమానికి పాటుపడడంతోపాటు నాగరికతకు దూరంగా కొండల్లో జీవిస్తున్న ఆదిమ ప్రజల భాష అయిన సవర భాషకు వ్యాకరణం రాసి,లిఖిత భాషగా గుర్తింపు తెచ్చారని తెలిపారు. కందుకూరి,గురజాడ అప్పారావు లతో కలిసి సాంఘిక దురాచారాలను రూపుమాపుటలో విశేషమైన కృషి చేశారని తెలిపారు. తెలుగు అధికార భాషగా, పరిపాలనా భాషగా కీర్తికెక్కుటకు గిడుగు పిడుగే మూల కారకుడు అని కొనియాడారు. తెలుగు భాషకు జవజీవాలు కలిగించి ప్రజల భాషగా తెలుగు భాషకు చిరస్థాయి గుర్తింపు తెచ్చిన గిడుగు వారి అడుగు జాడలో పయనించి తెలుగు భాషను కాపాడుకోవాల్సిన తక్షణ కర్తవ్యం నేడు ఏర్పడిందని,అందుకు తెలుగు వారందరూ సంసిద్ధులు కావాలని కోరారు.

# ఏపీ డిగ్రీ అడ్మిషన్ల గడువు పెంపు



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఏపీ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. రిజిస్ట్రేషన్ గడువు ఆగస్ట్ 26తో పూర్తి కాగా, సెప్టెంబర్ 1 వరకు పొడిగించారు. డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. వెబ్ ఆప్షన్ల గడువును సెప్టెంబర్ 2వ తేదీ వరకు పొడిగించారు. సెప్టెంబర్ 3న వెబ్ ఆప్షన్ల ఎడిట్, సెప్టెంబర్ 6న సీట్ల కేటాయింపు, 8న డిగ్రీ తరగతులు ప్రారంభం అవుతాయి.

# జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి ఎంపీడీవో కేజియా



కమలాపురం మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందేందుకు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కేజియా తెలిపారు శుక్రవారం డి.ఆర్.డి.ఏ - సీడప్ వారి ఆధ్వర్యంలో కమలాపురం ఎంపీడీవో కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె .మాట్లాడుతు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు . అలాగే, ఇలాంటి 'జాబ్ ఫెయిర్', ప్రతి నెల నిర్వహించడం జరుగుతుంది అని వివరించారు. ఈ కార్ర్యమానికి కంపెనీ ప్రతినిధులు విచ్చేశారు. ఈ జాబ్ మేళాకు మొత్తం 31 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో 25 మంది ఎంపికయ్యారని ఏపిఎమ్ గంగాధర్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ పృథ్వీరాజ్ తెలిపారు ఈ కార్యక్రమం లో వెలుగు సీసీలు, సీడప్ జె.సి.ఓ సుబ్బలక్ష్మి , అరుణ , అలాగే ఛానల్ ప్లే లిమిటెడ్ కంపెనీ నుండి హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో దాడులు, అక్రమ కేసులు, దొంగ ఓట్లు ఎంతోకాలం కొనసాగవు

## అంబకపల్లి వైఎస్సార్ సీపీ మహిళా నాయకులు

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామంలో శుక్రవారం లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి మహిళా విభాగం నాయకురాలు మాజీ ఎంపీపీ అమృత, మాజీ సర్పంచ్ నవీన, సర్పంచ్ అనురాధ, ముద్దుగారి రంగమ్మ, కిష్టపాటి కళావతి, రమాదేవి, బండి ముని శ్రీ, నారాయణమ్మ, వెంగమ్మ, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బీటెక్ రవి మాట్లాడిన మాటలకు తిప్పి కొట్టిన వైఎస్ఆర్సిపి మహిళా విభాగం వారు మాట్లాడుతూ వైస్సార్సీపీ వాళ్ళే షాపుపైన దాడి చేయించి , ఆ నెపం టీడీపీ వాళ్ళ పైన వేస్తున్నారని మాట్లాడు తున్నాడని , ఎవరు ఎలాంటివారో నియోజకవర్గ ప్రజలందరికి తెలుసు అని ఎవరు దొంగలో, ఎవరు మంచి నాయకులో అందరికీ తెలుసని అన్నారు. ప్రజలను భయపడిస్తూ బతుకుతున్నారని, దానికి మీరు చేసిన దాడులే ఉదాహరణ లు,జడ్పీటీసీ ఇండిపెండెంట్ అభ్యర్థి సైదాపురం సురేష్, వేల్పుల రాములపై దాడులు చేయించి మరలా మా నాయకులపైనే తప్పుడు కేసులు పెట్టించిన ఘనత బీటెక్ రవిది అన్నారు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగినట్లుగా బీటెక్ రవి వ్యవహారం ఉందన్నారు. ప్రజలకు మంచి చేసి పేరు తెచ్చుకోవాలి కానీ అప్రజాస్వామిక పద్ధతులు కొనసాగవన్నారు. అలాగే వైఎస్సార్సీపీ నుంచి పార్టీ మారిన విశ్వనాథరెడ్డి ఈనెల 2వ తేదీన పార్టీ



మారడం జరిగిందని, కిందటి నెల 31వ తేదీన వైస్సార్సీపీ వాళ్ళు ఫోన్ చేసి పార్టీ కార్యక్రమాలపై ఫోన్ చేయడం జరిగి ఉండవచ్చు అని ,దానిపై ప్రెస్ మీట్ పెట్టి బెదిరించాడని వైయస్ భాస్కర్ రెడ్డి పైన, శంకర్ రెడ్డి పైన, రాఘవరెడ్డి పైన, గంగాదరెడ్డి పైన విశ్వనాథరెడ్డి తప్పుడు కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. విశ్వనాథరెడ్డి ఎవరి మెప్పు కోసమో మాట్లాడుతున్నాడని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని వారు హితవు పలికారు.

# కేంద్ర కారాగారాన్ని సందర్శించిన జిల్లా న్యాయమూర్తి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప పురుషుల కేంద్ర కారాగారము మరియు ప్రత్యేక మహిళా కారాగారాలను, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను శుక్రవారం జిల్లా న్యాయమూర్తి యామిని ఆదేశాల మేరకు సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా న్యాయమూర్తి ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసు కున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి వారికి తెలిపారు,అనంతరం జైలు పరిసరాలను పరిశీలించి తగు సూచనలను సలహాలను సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది, లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, లీగల్ ఎయిట్ బాక్సులను పరిశీలించి జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, మానసిక వ్యాధులతో బాధపడే ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు, సకాలంలో మందులను వాడాలని తెలియజేశారు, వైద్యాధికారికి తగు సూచనలు ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో పురుషుల మరియు ప్రత్యేక మహిళ కారాగారముల సూపరింటెండెంట్ లు, పానల్ న్యాయ వాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

## గణనాథుని సేవలు భూమిరెడ్డి ఉమాదేవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని వినాయక చవితి పండుగ పురస్కరించుకుని శుక్రవారంవినాయక స్వామి విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలను భక్తులు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి హాజరయ్యారు. వాటిలో భాగంగా పులివెందుల పట్టణంలోని శ్రీరామ థియేటర్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక స్వామి మండపం వద్ద ఎమ్మెల్సీ



భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి గణనాధునికి విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొంది అనంతరం భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వారి చేతుల మీదుగా అన్న ప్రసాదాలను అందజేశారు.ఈ స్వామివారి సేవ కార్యక్రమాలలో పులివెందుల పట్టణంలోని భక్తతులందరూ విరివిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల రాఘవరెడ్డి పాల్గొన్నారు.

# గిడుగు' సంస్కారాన్ని అందిపుచ్చుకోవడమే అసల్కైన 'తెలుగు భాషా దినోత్సవం

## ఆచార్య మేడిపల్లి రవి కుమార్



**వెండిమర్రి మేజర్‌న్యూస్ :** గిడుగు వెంకట రామమూర్తి తెలుగు వ్యావహారిక భాషకు చేసిన సేవలోని సంస్కారాన్ని అందిపుచ్చుకోవడమే అసల్కైన తెలుగు భాషా దినోత్సవమని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఆచార్య మేడిపల్లి రవికుమార్ పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం శుక్రవారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో గిడుగు వెంకట రామమూర్తి 162వ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ముందుగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, వక్త ఆచార్య మేడిపల్లి రవికుమార్, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా విచ్చేసిన ఆచార్య మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పట్టుదల గల మనిషని, సాధారణ ఉపాధ్యాయుడుగా జీవితం ప్రారంభించినప్పటికీ తనకు పరిచయం లేని సవర భాషను నేర్చుకున్నారన్నారు. అంతేగాక ఆ భాషకు వ్యాకరణాన్ని, నిఘంటువును రూపొందించారన్నారు. శాస్త్రీయమైన పద్ధతిలో తెలుగు భాషను అధ్యయనం చేసినవారిలో గిడుగే ఆద్యుడన్నారు. గురజాడ అప్పారావు తన రచనలను మొదట గ్రాంథికభాషలో రాసినప్పటికీ, గిడుగు ప్రభావంతో తర్వాత వాడుకభాషలోనే రాశారన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు జీవితమంతా గ్రాంథికభాషలో రచనలు చేసినప్పటికీ ఆఖరిదశలో 1919లో రాజమండ్రిలో జరిగిన సభలో ఇకపై తాను రచించే రచనలు వ్యావహారికంలోనే ఉంటాయని తెలియజేయడం వెనుక గిడుగు ప్రభావం ఉందన్నారు. సభాధ్యక్షులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ నాగబు అనేది తొలి తెలుగు పదమని, అది అమరావతి శాసనం ఆధారంగా తెలిసిందన్నారు. పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు విద్యార్థులు తెలుగును తప్పని సరిగా చదివినప్పుడే వాళ్ళకు తెలుగు భాషా సాహిత్యాల పట్ల మక్కువ పెరుగుతుందన్నారు. ఇంట్లో, స్నేహితుల మధ్య, నలుగురు కలిసే చోట తెలుగులో మాట్లాడుకోవాలని, అలా తెలుగు పరిరక్షింపబడి అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమాన్ని సహాయ పరిశోధకులు డా? భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా? చింతకుంట శివారెడ్డి సమన్వయం చేశారు. కార్యక్రమం అనంతరం వక్త ఆచార్య మేడిపల్లి రవికుమార్‌ను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్, సహాయ పరిశోధకులు డా? భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా? చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది కలసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.చంద్రశేఖర రెడ్డి, భూపతి రాయల్, కొత్తపల్లి రామాంజనేయులు, శ్యామసుందర్ రెడ్డి, కందిమల్ల రాజారెడ్డి, సుబ్బరాయుడు, చెంచిరెడ్డి, విద్యాసాగర్, మల్లికార్జున, విశ్వనాథ్, సునీల్ కుమార్, శ్రీకాంత్, రామసుబ్బయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనలు చేసేవారే ముందుంటారు

### జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మారెడ్డి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, సమస్యకు పరిష్కారం చూపే వినూత్న ఆలోచనలు మిమ్మలను ఉన్నత స్థాయిలో నిలుపుతాయని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి. బ్రహ్మ రెడ్డి అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో " మోటివేషనల్ టాక్ ఆన్ కిరీర్ గైడెన్స్" పై అవగాహన సదస్సు విశ్వ విద్యాలయ ప్రాంగణంలోని అన్నమాచార్య సేన హాల్లో శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ వి బ్రహ్మారెడ్డి కీలక ఉపన్యాసం చేస్తూ నేటితరం యువత సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారని గుర్తుచేస్తూ కెరీర్ లో సక్సెస్ కావాలంటే మాట్లాడడం నేర్చుకోవాలన్నారు మరిముఖ్యంగా పుస్తకాలు చదవడం అలవాటుగా మారితే ఒక కొత్త లోకం చూసినట్లు ఉంటుందన్నారు. మంచి సినిమాలు చూడాలని అందులోని విలువైన విషయాన్ని జీవితానికి ఉపయోగపడే వాటిని తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని, ఉద్వేగాలు , ఉద్రేకాలకు దూరంగా ఉండాలన్నారు. అతిగా ఆలోచించడం మానివేయాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది లేకుండా , స్వతంత్ర జీవించడం అలవర్చుకోవాలని తెలిపారు. పాటలు మనిషిని హింసించలేవనే విషయాన్ని గుర్తు చేస్తూ గౌతమ బుద్ధుడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వ్యక్తిగత జీవితం, కుటుంబం, సామాజిక జీవితాలు, వృత్తి, అభిరుచులు, ఉద్యమాలు కు అవసరమైన ఉమ్మడి లక్షణాల పట్ల అవగాహన కల్పించారు. ఇతర భాషలను తనలో కలుపుకున్నంత కాలం తెలుగు భాషకు వచ్చిన నష్టమేమీ లేదని మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రస్తావించారు. వైవియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ నైపుణ్యాలు పొందడంలో గత కాలానికి నేటికీ అనూహ్య మార్పులు వచ్చాయని గుర్తుచేస్తూ కొత్త వాటిని నేర్చుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి నిన్ను నువ్వు అన్వేషించుకుని ముందుకు వెళితే విజయ తీరాలు చేరుకుంటారన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని సమయపాలన పాటిస్తూ వాటిని సాకారం చేసుకోవాలన్నారు. రేనాటి చోళుల కాల ఆరో శతాబ్దంలో జన్మించిన తెలుగు ప్రాచీనమైనదని తెలిపారు. ఎన్ని భాషలు వచ్చినా మాతృభాష గొప్పదనం ఎందులోనూ ఉండదన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని తీసుకువచ్చేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. విద్య ,ఆరోగ్యం, మూఢనమ్మకాల పట్ల చైతన్యం చేస్తూ , సమాజ రుగ్మతల పట్ల జెవీవే కొరడా ఝులిపిస్తోందన్నారు. ఎన్ఎస్ఎస్ విశ్వవిద్యాలయ సమన్వయకర్త ఎన్ వెంకట్రామిరెడ్డి సభా సమన్వయం చేస్తూ విద్యార్థుల ప్రయోజనార్థం ఎన్ఎస్-ఎస్ ఎన్నో కార్యక్రమాలు చేస్తోందని వివరించారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనల పట్ల దృష్టి సారించాలని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ సైకాలజీ సహ ఆచార్యులు డాక్టర్ లలిత విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఆచార్య ఎం. అనిత, డాక్టర్ కే శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ ఎస్. రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ టి. సురేష్ బాబు, సుధీర్, డాక్టర్ మరియదాస్, మనస్విత, వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్

### అనర్హుల పెన్షన్ తొలగించాలి - అర్హులకు ఇవ్వాలి - టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రములో ఎక్కడ చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేసిన సంక్షేమం గురించి చర్చ జరుగుతుందని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమం అమలు చేయాలంటే చంద్రబాబు నాయుడు తెలుగు దేశం ప్రభుత్వానికే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 64 లక్షల మంది ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు,67 లక్షల మందికి తల్లికి వందనము, అన్నదాత సుఖీభవ తో 3173 కోట్లు,2684 కోట్లతో 2 కోట్లు రాయితీ గ్యాస్ సిలిండర్లు,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, మెగా డిఎస్సీ ద్వారా 16347 టీచర్స్ ఉద్యోగాలు భర్తీ,ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు,ఆలయాల్లో దూప దీప నైవేద్యాలకు 10 వేలు ఆర్థిక సహాయం,అర్చకులకు 15 వేలు జీతాలు పెంపు,ఇమామ్ మౌజన్లకు 15 వేలు పెంపు, నాయీ బ్రాహ్మణులకు 25000/- జీతాలు పెంపు,గీత కార్మికులకు 10 శాతము మద్యము షాపులకు,భార్లకు రిజర్వేషన్, మత్స్య కారులకు 259 కోట్లతో సహాయం, చేనేతలకు ఉచిత కరెంట్,40 వేల సెలూన్లకు 200 యూనిట్లు ఉచితం, ఎస్సీ వర్గాలకు నష్టం లేకుండా వర్గీ కరుణ, 204 అన్నా క్యాంటిన్లతో 5.16 కోట్లు మందికి 5 రూపాయలకె అన్నంతో సంక్షేమంగా ప్రజలు అందించాము అని స్పష్టంగా వివరించారు.వైసీపీ ప్రభు త్వంలో నకిలీ వికలాంగుల సర్టిఫికెట్ తో చలామణి అవుతున్న ఆరోగ్య వంతులను తొలగించి అర్హులకు వర్తింప చేయా లన్నారు. నిజమైన అర్హులు టెక్నికల్ గా తప్పు జరిగింటే కలెక్టర్,ఎంపీడీఓ ద్వారా తిరిగి పెన్షన్ పొందవచ్చు అని తెలిపారు.



# చితికిపోతున్న చిన్న పరిశ్రమలు

నేడు జాతీయ చిన్న పరిశ్రమల దినోత్సవం

**ప్రొద్దుటూరు , మేజర్‌న్యూస్ :** స్థూల దేశీయోత్పత్తిలో దాదాపు 30శాతం, ఎగుమతుల్లో 45శాతానికి పైగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు సమకూరుస్తున్నాయి. దేశవ్యాప్తంగా విస్తరించిన 6.3 కోట్ల ఎంఎస్ఎంఈలు సుమారు 12 కోట్ల మందికి జీవనోపాధి కల్పిస్తున్నాయి. వస్తువులు, సరకుల తయారీ, ఉత్పత్తి, నిర్వహణ, సంరక్షణ రంగాల్లో సేవలందిస్తున్న ఈ పరిశ్రమలు ఆర్థికాభివృద్ధితో పాటు ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి ఈ పరిశ్రమ ఇప్పుడు గడ్డుపరిస్థితులను ఎదుర్కొంటోంది. ప్రభుత్వం అండగా నిలవాల్సిన సమయం ఇది. కొన్ని ప్రతికూల పరిస్థితులు మరియు విధానాల కారణంగా చిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి. అయిన ప్పటికీ ప్రభుత్వం వాటిని ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటోంది.

### చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు:

ఆర్థిక సమస్యలు: ముడి సరుకులు, కార్మికుల లభ్యత, మార్కెట్ పరిస్థితుల వల్ల కలిగే ఒత్తిడి, ప్రభుత్వ ఆర్థిక ప్యాకేజీలు సమయానికి అందకపోవడం వంటివి సమస్యలను సృష్టిస్తున్నాయి.

### ప్రభుత్వ విధానాలు:

కొన్ని ప్రతికూల విధానాలు చిన్న పరిశ్రమల ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తున్నాయి.కోవిడ్-19 ప్రభావం: కోవిడ్ మహమ్మారి ప్రభావంతో అనేక పరిశ్రమలు మూతపడ్డాయి, కొన్నవి మూసివేత అంచుల వరకు వెళ్లాయి.

### ప్రభుత్వ చర్యలు:ఆర్థిక ప్యాకేజీలు:

కోవిడ్ తర్వాత చిన్న పరిశ్రమలను ఆదుకోవడానికి ప్రభుత్వం కొన్ని ఆర్థిక ప్యాకేజీలను ప్రకటించింది.

### యువతకు ప్రోత్సాహం:

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, చిన్న వ్యాపారాల వృద్ధిని ప్రోత్సహించడానికి చర్యలు చేపడుతున్నారు.

### భూ సేకరణ:

చిన్న పరిశ్రమలను నెలకొల్పడానికి అవసరమైన భూ సేకరణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.




### చిన్న పరిశ్రమల ప్రాముఖ్యత:

ఉద్యోగ కల్పన: భారతదేశంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్నది ఈ రంగమే. ఆర్థిక వృద్ధి: ఆర్థిక వ్యవస్థలో 30% వాటాతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఉత్పత్తి: భారీ పరిశ్రమలకు మధ్యంతర వస్తువులను అందిస్తూ, దేశ ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలుస్తున్నాయి.

# వర్షపు నీటిలో గోంగూర మొక్కలతో నిరసన



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో సరైన ప్లానింగ్ లేకుండా, సరైన క్వాలిటీ లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని దీని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ ఫణి రావు పేర్కొన్నారు.పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి వేణుగోపాల స్వామిగుడి వరకు రోడ్డు పరిశీలించడం జరిగినది. ప్రతి చోటా అవకతవకలతోనే రోడ్డు నిర్మి స్తున్నారని ప్రజలు వాపోతున్నారన్నారు. అందుకు నిరసనగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ ఆధ్వర్యంలో సాయిబాబా గుడి వద్ద వర్షపు నీటిలో ప్రజలు గోంగూర మొక్కలను నాటి నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు సరైన పద్ధతిలో రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయని యెడల రోడ్డును దిగ్బంధం చేస్తామన్నారు. రోడ్డుపై అక్కడక్కడ నీరు నిల్వ ఉండ టం వల్ల ఎంతో మంది వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పోరుమామిళ్ల రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ విజిట్ చేసి వీలైనంత త్వరగా పూర్తి చేసేటట్లు చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# జిల్లాలో చెరువులకు మరమ్మతులు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి - రూ. 7308.49 లక్షలతో.. 100 చెరువులకు మరమ్మతు పనులకు ఆమోదం

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని మైక్రో ఇరిగేషన్ ట్యాంకులు, కాల్వలకు మరమ్మతులు చేపట్టి.. చివరి ఆయకట్టుకు కూడా సాగునీరు అందించి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. నీటి వనరుల మరమ్మతులు, పునర్నిర్మాణం, పునరుద్ధరణ కార్యక్రమంపై జిల్లా స్థాయి అమలు మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నీటి సంరక్షణను మెరుగుపరచడం మరియు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమున్నితంగా ఉపయోగించడం ద్వారా రాష్ట్రాన్ని కరువు నిరోధకంగా మార్చడం కోసమే... మరమ్మతులు, ఆధునీకరణ, పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. గత కొన్నేళ్లుగా తగినంత నిర్వహణ లేకపోవడం వల్ల మరమ్మతులకు నోచుకోలేకున్న అనేక మైనర్ ఇరిగేషన్ ట్యాంకు (చెరువు)లు అధికంగా బురదతో నిండిపోవడంతో పాటు మట్టి కట్టలు ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం వంటి పరిస్థితులు నెలకొన్నాయన్నారు. తద్వారా.. నీటిపారుదల కాలువలు, తూములు తదితర అదనపు నీటి వనరుల సదుపాయాలు శిథిలావస్థలో ఉన్నాయని.. అలాంటి వాటిపై ఆర్.ఆర్.ఆర్. జిల్లాస్థాయి అమలు పర్యవేక్షణ కమిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా నీటి సంరక్షణ మరియు నిర్వహణను మెరుగుపరచడం, సాంప్రదాయ నీటి వనరుల క్రియాత్మక సామర్థ్యాన్ని పునరుద్ధరించడంవంటి చర్యలతో పాటు.. సుస్థిరమైన వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించి రాష్ట్రాన్ని కరువు నిరోధక ప్రాంతంగా తీర్చడమే ఈ కమిటీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అందులో భాగంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా ఉపయోగించుకుని.., భూగర్భ జలాలను



కాపాడుకుంటూ.. జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో.. జిల్లాలో మొత్తం 42904.12 ఎకరాల ఆయకట్టు కలిగిన 138 నీటిపారుదల ట్యాంకులు ఉన్నాయని అందులో 100 ట్యాంకులను రిపేర్లు, రినోవేషన్, రిస్టోరేషన్ ఫేస్-3 కార్యక్రమం దశ III ద్వారా కింద అభివృద్ధి పనులు చేపట్టేందుకు డీఎల్ఐ, ఎంసి కమిటీ ప్రతిపాదించడం జరిగింది. 100 ట్యాంకులకు బండ్, ఇన్వాయిస్‌లు, స్లూయిస్, సరఫరా ఛానెల్‌లు మరియు నీటిపారుదల ఛానెల్‌ల మరమ్మతులు అవసరం అని గుర్తించి.. సంబంధిత పనుల నిర్వహణ వ్యయ అంచనా రూ. 7308.49 లక్షలు వెచ్చించేందుకు జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. కాగా ఈ పనులను కరువు పీడిత ప్రాంతం మరియు మారుమూల అంతర్గత అభివృద్ధి లోని 24 మండలాలను కవర్ చేయడానికి సద్వినియోగం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో.. ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్ సమీ, ఇరిగేష కడప డివిజన్ ఈఈ వెంకట్రామయ్య, మైక్రో ఇరిగేషన్ ఈఈ కె.వి.ఎస్. ప్రసాద్, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి మురళీధర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో భద్రత పటిష్టం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని... జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కల్పించేందుకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల లోపలే కాకుండా పరిశ్రమల చుట్టుపక్కల ఉన్న ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరింత భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఆన్ సైట్ కాకుండా ఆఫ్ సైట్ లో అలారం సిస్టం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయి కమిటీ లో పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందులో భాగంగా.. జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రత చర్యలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమల్లో తగిన రక్షణ, భద్రతఎమర్జెన్సీ కల్పించేందుకు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్ చర్యలను ఖచ్చితంగా పాటించాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడ పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, ఆయా కంపెనీల అధికారులు.. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ, ఫైర్ శాఖల అధికారులు సమన్వయంతో.. తరచుగా మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ.. కార్మికుల్లో, ప్రజల్లో ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన పెంపొందించాలన్నారు. పరిశ్రమల్లో తరచూ తనిఖీలను చేసి నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ చిన్నారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఏపీఎస్ పిడీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పిసిఎల్, ఫైర్ శాఖ, సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

### పెండింగ్ అప్లికేషన్లను త్వరితగతిన పూర్తిచేయండి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబంధించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు.పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27 ద్వారా ఎస్సీ, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 4 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 97.92 లక్షల రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ.78.68 లక్షల మేర రాయితీల మంజూరు ఆమోదం తెలిపారు.ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబంధిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఎం శ్రీనివాసమూర్తి,లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నా రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, డిడిఆర్ఎఫ్ అధికారులు,డిటిసీ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు,ఏపీఐఐసీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములూరులో వైభవంగా వినాయక నిమజ్జనం



**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం లోని వేములూరు గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకునికి మూడు రోజులపాటు విశేష పూజలను నిర్వహించారు శుక్రవారం ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించగా 81500 రూపాయలతో సూర గంగిరెడ్డి దక్కించుకున్నారు కలశం చెంబు ను ముడమాల ధర్మారెడ్డి 10000 వేలకు చెరుకు ను సిద్ధవటం ధనలక్ష్మి 8000 వేలకు మొక్కుకొన్న, ఎలక్కాయలను 10500 రూపాయలతో దేవర పెద్ద వెంకటయ్య వేలం పాటలో దక్కించుకున్నారు వారికి కమిటీ సభ్యులు ఘనంగా శాలువా సత్క రించి అభినందించారు అనంతరం సాయంత్రం నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు మండపం వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు నిమజ్జన కార్యక్రమంలో ఏర్పాటుచేసిన డీజే, భజన, కోలాటం లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను అలరిం చాయి ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజినెస్ రిఫార్మ్ సర్వేలో పాల్గొనండి

### యాక్షన్ ప్లాన్ లో బాగంగా జిల్లా స్థాయి ఔట్ రీచ్ వర్క్ షాప్

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బిజినెస్ రిఫార్మ్ సర్వేలో జిల్లాలోని సంబంధిత శాఖల నుండి సేవలు అందుకున్న ప్రతినిధులు సర్వేలో పాల్గొనేలాగా చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు బిజినెస్ రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ లో బాగంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా స్థాయి ఔట్ రీచ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. బిజినెస్ రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ లో బాగంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా సేవలు అందుకున్న ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బిజినెస్ రిఫామ్స్ సర్వేలో ఫాస్ట్ విధానంలో పాల్గొనేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖలు అందించిన అప్రూవల్, సర్టిఫికెట్స్, సేవలపైన ఈ సర్వే ఉంటుందన్నారు. రాబోవు రెండు వారాల లోపల డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ ఫోన్ కాల్స్ ద్వారా ఈ సర్వే చేపట్టనుందని తెలిపారు. సేవలు అందుకున్న ప్రతినిధులు తమ పాజిటివ్ ఫీడ్ బ్యాక్ అందజేసే విధంగా సంబంధిత శాఖలు వారికి అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు సేవలందించిన ప్రతినిధులతో వాట్సప్ గ్రూపుల ద్వారా, ఫోన్ కాల్స్ చేసి బిజినెస్ రిఫార్మ్ సర్వే పై ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇండస్ట్రీ కన్సల్టెంట్ అసిస్టెంట్ మేనేజర్ రవితేజ, పరిశ్రమల శాఖ అధికారులు, పొల్యూషన్ బోర్డ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు, చాపాడు మండలంలో మూడవ రోజు వినాయకుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం పూజ చేసిన తర్వాత భక్తులు వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు ర్యాలీగా బయలుదేరారు. పల్లెల్లో గణనాథుల శోభాయాత్రతో సందడి వాతావరణం నెలకొంది. అల్లాడుపల్లి కుందూ నదికి భారీగా గణనాథులు తరలివెళ్లాయి. గణేశ్ విగ్రహాలను చూసేందుకు భారీగా భక్తులు తరలి రావడంతో అటు సీతారాంపురం రోడ్డు, ఇటు అల్లాడుపల్లి రోడ్డు జనంతో నిండిపోయాయి. మైదుకూరు, ప్రొద్దుటూరు నుంచి బయలుదేరిన వినాయకుడి విగ్రహాలు చాపాడు మీదుగా వచ్చి కుందు నదిలో ర్యాలీగా వచ్చి నిమజ్జనం చేశారు. కుందు నది పరిసర ప్రాంతాల్లో భారీ పోలీసు భద్రతను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ భద్రతలో భాగంగా మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్, చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య మరియు వారి సిబ్బంది పరివేక్షణలో నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.



# ఎర్రగుండు వెంకటరమణ రూ. 35 వేలకు లడ్డు కైవసం

## ఘనంగా గణనాథుని నిమర్జనం



**పులివెందుల- వేముల, మేజర్‌న్యూస్ :** వేముల మండలం వ్యాప్తంగా వినాయక నిమర్జనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వినాయక చవితిని పండుగను పురస్కరించుకొని మూడురోజుల పాటు పూజలు నిర్వహించి శుక్రవారం నాడు నిమర్జనం వేడుకలు నిర్వహించారు. జై బోలో గణేష్ మహారాజ్‌కి జై అని నినాదాలతో హెూరెత్తించారు. వేముల మండలం గొం దిపల్లె గ్రామంలో లడ్డు వేలం పాట నిర్వహించగా యర్రగుండు వెంకట రమణ రూ. 35000 వేలకు లడ్డు కైవసం చేసుకొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. వినాయక ఊరేగింపులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోలాటం, పలు కార్యక్రమాలు ఆకట్టుకుంటూ నిమజ్జన కార్య క్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య వినాయక మండప విగ్రహానికి మూడో బహుమతి

## విగ్నేశ్వరుని దర్శించుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని మారుతి థియేటర్ సమీపంలో కొలువుదీరిన ఏకలవ్య విగ్నేశ్వరుని మండపంలో విగ్నేశ్వరునికి మూడో బహుమతి వచ్చిందని మండప నిర్వహకులు చిన్న తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపాకు వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి లు పాల్గొని స్వామివారిని దర్శించుకొని వివిధ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్న వారిని ఘన స్వాగతం పలికి దుశాల్వాతో పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చిన్నా మాట్లాడుతూ అంబక పల్లె నారాయణస్వామి, ఈ విగ్రహాన్ని 70000 ఖర్చు చేసి తెప్పించడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ భోజన కార్యక్రమాలను తన సొంత నిధులతో ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. పట్టణంలోని వినాయక విగ్రహాలలో ఈ విగ్రహానికి మూడో బహుమతి వచ్చిందన్నారు. ఈ బహుమతి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం మా వీధిలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, పెద్ద వీరయ్య, చోటు, తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని మూల వీధికి చెందిన కీ"శే" మూలే వీరారెడ్డి కుమారుడు బ్రహ్మానంద రెడ్డి గుండెపోటుతో శు క్రవారం హఠాత్తుగా మరణించడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అతని పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు. వైసిపి నాయకులు రాళ్ళపల్లి నరసింహులు, బయపురెడ్డి, ఓబయ్య, ప్రసాద్ లు పాల్గొన్నారు.

**విశ్వనాథ్ రెడ్డి ఘన నివాళి.**

అలాగే వైఎస్ఆర్సిపి బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త విశ్వనాథ్ రెడ్డి మూలబ్రహ్మానంద రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు పోరుమామిళ్ల పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీ



**కడప, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారు మాధవి రెడ్డి జన్మదిన సందర్భంగా కడప సబ్‌జైల్ సమీపంలో గల శ్రీ చౌడ మ్మ వృద్ధాశ్రమంలో శుక్రవారం కడప 9వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయ కులు, శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ కార్యక్రమం,పండ్లు,కేక్ కటింగ్ నిర్వ హించారు. ఈసందర్భంగా మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సామా న్యులు, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి, కార్యకర్తల కోసం నిరం తరం పాటుపడే మహెూన్నత వ్యక్తి ఎమ్మెల్యే రెడ్డిపగారి మాధవి రెడ్డి అని చంద్ర శేఖర్ రెడ్డి కొనియాడారు, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని కోరారు. కడప ప్రజలకు మరింత సేవ చేయాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కొరకుంటున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం వి కృష్ణారెడ్డి తాడిపత్రి గంగాధర్, ఆనంద్ బాబు ,శివ , భాస్కర్ రెడ్డి,కొండాయపల్లె ప్రసాద్ నాయుడు, శ్రీ చౌడమ్మ వృద్ధాశ్రమం నిర్వాకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందలలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగపు వారు తెలుగు భాషా దినోత్సవం జరిపారని కళా శాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మా ట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గ్రాంధిక భాష అర్థం చేసు కోవడానికి, భావ ప్రకటన చేయడానికి చాలా కష్టతరమైనదని తెలుసుకొని ప్రజ లు సరళంగా మాట్లాడే వాడుక భాషనే పాఠ్యాంశ భాషగా ఉండాలని పోరాడిన వ్యక్తుల్లో గిడుగు మొదటివారని అన్నారు. తదుపరి వైస్ ప్రిన్సిపల్ డా.సి.బాల నారాయణ మాట్లాడుతూ "భాషలందు తెలుగు లెస్స" అనే నానుడి మన భవిష్యత్తు తరాలు గుర్తించే విధంగా ప్రతి ఒక్కరు భాష పట్ల ప్రేమ కలిగి ఉండి అర్థవంతంగా మాటలాడుకోవాలని సూచించారు.తర్వాత తెలుగు విభాగాధిపతి డా.కె.విజయలక్ష్మి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులుగారు సవర భాష కు లిపిని రూపొందించి ఆ భాషకు వ్యాకరణం,నిఘంటువులను రూపొందిం చారు. సవర భాషకు గొడుగు గిడుగు అని,వ్యవహార భాషా ఉద్యమ పితామ హుడు అని కొనియాడారు.ఈకార్యక్రమంలో డా.రాధిక, హేమావతి,లిఖిత, మస్తాన్ బి,ప్రశాంతి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి ఆపరేషన్ చేయించుకన్న వారికి 31న ఉచిత వైద్య పరిక్షలు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** గతంలో కంటి ఆపరేషన్ చేసుకున్న వారికి మాన వత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 31న ఉచిత కంటి వైద్య పరీక్ష లను నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి చెక్ అప్ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరిన్ని సమాచారం కోసం 9502485242 నెంబర్ కి సంప్రదిం చాలని కోరారు.

# సింహ వాహనంపై శ్రీ రంగనాథుడు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజా బ్రహ్మోత్సవా లలో భాగంగా శుక్రవారం శ్రీ రంగనాథ స్వామి వారు సింహ వాహనంపై దర్శనం ఇచ్చారు. శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ రంగనాథ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఈవో కొట్టే వెంకటరమణ, చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ,ధర్మకర్త మాధవాచారి ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ఆకుతోటపల్లిలో లక్ష పలికిన గణేష్ లడ్డు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో మూడు రోజులు పాటు వినాయకుని ఉత్సవాలు కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు శుక్రవారం ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం కమిటీ సభ్యులు లడ్డు వేలం పాట నిర్వహించగా లడ్డు వేలంలో బోవిల్ల చిన్న నరసింహారెడ్డి బోవిల్ల పార్వతమ్మ దంపతులు లక్ష రూపాయలకు లడ్డూను వేలంలో పాడి దక్కించుకున్నారు వారికి గణేష్ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందించారు అనంతరం వినాయకుడు సాయంత్రం నిమజ్జనానికి గ్రామస్తులు కమిటీ సభ్యులు తరలించారు

# అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** గణేష్ నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శు క్రవారం పట్టణంలోని కడప రోడ్డులోని హనుమాన్ నగర్ లో నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తర్వాత లడ్డు వేలం పాట నిర్వహించారు. లడ్డు వేలం పాటలో వలి రూ. 31 వేలకు దక్కించుకున్నారు. అనంతరం డప్పు, వాయిద్యాల మధ్య భారీ భక్త సమూహంతో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంగా బోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ నినాదాలు చేశారు. పట్టణ పరిధిలోని బొగుడుపల్లి సమీపంలో ఉన్న వంకలో నిమజ్జనం చేశారు. అలాగే పట్టణంలో ని పలు గణేష్ మహరాజ్ని నిమజ్జనం చేశారు.

